తెలంగాణ పరిశ్రమల శాఖ

# బడ్జెట్ ప్రసంగం 2022-2023

## పరిశ్రమల కమీషనర్ కార్యాలయము

### టిఎస్-ఐపాస్ (తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్ట్ ఆమోదం మరియు స్వయం ధృవీకరణ వ్యవస్థ):

పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను పొందటానికి టిఎస్-ఐపాస్ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. దేశపాలన చరిత్రలోనే విప్లవాత్మకం, వినూత్నం అయిన టీఎస్ ఐపాస్ చట్టాన్ని పూర్తిగా ఆన్ లైన్ వ్యవస్థ గా రూపొందించడం మా ప్రభుత్వ పారదర్శకత, జవాబుదారితనానికి నిదర్శనం. పారిశ్రామిక అనుమతులు పొందడం పెట్టుబడిదారుల చట్టబద్ధమైన హక్కు అని గుర్తించిన తొలి ప్రభుత్వం దేశంలో మాదే అని చెప్పడానికి నాకెలాంటి సందేహం లేదు.

ఏ ఒక్క కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఏ ఒక్క అధికారిని కలవాల్సిన అవసరం లేకుండా, రూపాయి మందం అవినీతికి కూడా ఆస్కారం ఇవ్వకుండా పటిష్టంగా ఈ టిఎస్-ఐపాస్ చట్టాన్ని రూపొందించామని చెప్పడానికి నేను గర్విస్తున్నాను. పరిశ్రమ ఏర్పాటుకు కావాల్సిన అన్ని అనుమతులను గరిష్టంగా 30 రోజులలో పొందే అవకాశం ఈ చట్టం కల్పిస్తుంది. ఒకవేళ నిర్ణీత వ్యవధిలో అనుమతులు రాకుంటే అందుకు బాధ్యులైన అధికారులకు జరిమాన విధించడంతో పాటు డీమ్డ్ అప్రూవల్ గా పరిగణించి సంబంధించిన పరిశ్రమకు అనుమతులు ఇవ్వడం టీఎస్ఐపాస్ ప్రత్యేకత. ఇక స్వియధృవీకరణతో సొంత పూచికత్తుపై అనుమతులు పొందడంతో నియమ, నిబంధనలు పాటించే విషయంలో పరిశ్రమ యాజమాన్యాలపై మరింత బాధ్యత ఉంటుంది.

టీఎస్ ఐపాస్ తో ఇప్పటివరకు 19,145 పరిశ్రమలు అనుమతులు పొందాయి. 14,618 పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించాయి. మిగతా పరిశ్రమల నిర్మాణం వివిధ దశలలో ఉంది. ఈ పరిశ్రమల ఏర్పాటుతో రూ.2,27,695 కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు 16,31,759 మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి.

## టీ-ఐడియా (T-IDEA) పథకం

తేది:01.01.2015 నుండి తెలంగాణలో ఉత్పత్తి ప్రారంభించిన పరిశ్రమలకు టి-ఐడియా పథకంతో మా ప్రభుత్వం అనేక ప్రోత్సహకాలను అందిస్తోంది. స్థిర పెట్టుబడిపై రాయితీ, స్టాంపు డ్యూటీ, ట్రాన్స్ఫర్ డ్యూటీపై రాయితీ, స్థిర పెట్టుబడి ఋణములపై రాయితీ, చెల్లించే వడ్డీపై రాయితీ, అమ్మకపు పన్నుపై రాయితీ, విద్యుత్ చార్జీలపై రాయితీ...ఇలా వివిధ రకాలైన ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్పిస్తోంది. పారదర్శకమైన ఆన్ లైన్ విధానంతో నిర్ణీత వ్యవధిలో ఈ రాయితీలు పరిశ్రమలకు అందుతున్నాయి. భారీ పెట్టుబడులు పెట్టి భారీగా ఉపాధి కల్పించే మెగా ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన రాయితీలను తెలంగాణా ప్రభుత్వం కల్పిస్తోంది. ఇప్పటివరకు 24,084 అప్లికేషన్లకుగాను 3,059 కోట్ల రూపాయల రాయితీలు మంజూరు చేయటం జరిగింది.

## షెడ్యూల్ కుల,షెడ్యూల్ తెగల వారికి ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహక రాయితీ పథకం (T-PRIDE)

సమాజంలో ఎంతో వివక్షను అనుభవిస్తున్న వర్గాల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం త్రికరణశుద్ధిగా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఎక్కడ అవకాశం ఉన్నా షెడ్యూల్డ్ కుల, షెడ్యూల్డ్ తెగలకు గరిష్టప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నాము. అందులో భాగంగానే టీ-ప్రైడ్ పథకంలో షెడ్యూల్ కుల, షెడ్యూల్ తెగల వారికి అదనపు రాయితీలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తోంది. స్థిరపెట్టుబడిపై 35% చొప్పున రాయితీ , పారిశ్రామిక వాడలో కొనే భూమి ధరపై 50 % వరకు తిరిగి పొందే రాయితీ, విద్యుత్ చార్జీల పై యూనిట్ ఒక్కంటికి రూ.1.50 చొప్పున పొందే రాయితీ, మహిళా పారిశ్రామిక వేత్తలకు అదనంగా10% చొప్పున రాయితీలను కల్పిస్తున్నాము. ఇప్పటివరకు షెడ్యూలు కులాలకు చెందిన 23,268 అప్లికేషన్లకుగాను రూ.1042 కోట్ల మొత్తం రాయితీలను, అలాగే షెడ్యూలు తెగలకు చెందిన 23,742 అప్లికేషన్లకుగాను రూ.1077 కోట్ల మొత్తం రాయితీలను మంజూరు చేశాము.

## సులభతర సరళీకృత వ్యాపార విధానం (EODB)

దేశంలో వాణిజ్య విధానాలను సులభతరం చేయడం, నియమ నిబంధనలను క్రమబద్ధీకరించడం, సంబంధిత కార్యాలయాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయటానికి సులభతర సరళీకృత వ్యాపార విధానం (EODB) కింద పలు సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం సూచిస్తుంది. ఈ సంస్కరణలను ప్రభావవంతంగా అమలుపరిచే రాష్ట్రాలకు ప్రతీ సంవత్సరం ర్యాంకులు ఇస్తుంది. 2016 సంవత్సరానికి గాను దేశంలోనే మొదటి ర్యాంకును తెలంగాణ రాష్ట్రం సాధించిన విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను. 340 సంస్కరణలు సూచించిన ప్రణాళికలో తెలంగాణా 98.78 % స్కోరు సాధించింది.

ఇక 2020 సంవత్సరానికి గాను 301 సంస్కరణలతో రూపొందించిన ప్రణాళికలోని అన్ని అంశాలను 100% అమలుపరిచి ఉన్నత స్థానాన్ని నిలబెట్టుకోవటానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది

## *Year wise EoDB Rankings*

| Year | No. of Reforms | Our Rank |
|---|---|---|
| **2015** | 285 | 13 |
| **2016** | 340 | 1 |
| **2017** | 372 | 2 |
| **2019** | 187 | 3 |
| **2020** | 301 | awaited |

## తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా కార్పొరేషన్ లిమిటెడ్

## (TSIIC)

### పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

ఆదర్శవంతమైన ప్రభుత్వ విధానాలను రూపొందించి పెట్టుబడులు సాధించినంకఅత్యంత కీలకమైన మౌలిక వసతుల కల్పనపై మా ప్రభుత్వం దృష్టి సారించింది. టీఎస్ఐఐసీ, ఇతర శాఖల ఆధ్వర్యంలో పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులను భారీ ఎత్తున కల్పించింది. ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక పార్కులతో పాటు ప్రపంచంలోనే అతి పెద్దదైన సింగిల్ లార్జెస్ట్ ఫార్మా క్లస్టర్ హైదరాబాద్ ఫార్మాసిటీ మొదలుకుని, దేశంలోనే అతిపెద్ద కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు వరకు అనేక రంగాలకు ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేశాము.

## తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ లిమిటెడ్ (TIHCL):

- ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ లిమిటెడ్ ప్రత్యేకమైన వినూత్న సంస్థ, దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ ఇలాంటి సంస్థ లేదు.
- ఆర్థికంగా ఒత్తిడిలో ఉన్న పరిశ్రమలకు / ఖాయిలా పడిన సూక్ష్మ చిన్న పరిశ్రమలకు TIHCL ద్వారా పునరుజ్జీవనం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణదాతలు మరియు ఇతర సంబంధితులతో చర్చల ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నిస్తుంది.
- TIHCL గత 4 సంవత్సరాలలో 334 మంది ఖాతాదారులకు కన్సల్టెన్సీ మరియు సలహా సేవలను అందించింది.
- TIHCL కొన్ని సందర్భాల్లో నిధుల సహాయాన్ని కూడా అందిస్తుంది. ఇప్పటివరకు, 34 యూనిట్లకు రూ.4.28 కోట్ల నిధులు సమకూరాయి.
- TIHCL గత 3 సంవత్సరాలలో ప్రోత్సాహకాల ప్రాధాన్యత విడుదలకు సహాయపడే 143 యూనిట్లకు డయాగ్నొస్టిక్ స్టడీ నివేదికలను అందించింది.
- ఈ సంస్థ ఆర్థిక మార్గదర్శకాలను మైక్రో మరియు స్మాల్ ఎంటర్‌ప్రైజ్ సెగ్మెంట్‌లకు అవగాహన కలిగిస్తుంది. ఇది SARFASEI వేలం నుండి రూ.1.3 కోట్ల విలువైన ఆస్తులను కాపాడింది మరియు 1,770 మంది కార్మికులకు ఉపాధి పునరుద్ధరించబడింది మరియు రూ.99.60 కోట్ల విలువైన భౌతిక ఆస్తులు గత సంవత్సరంలో రక్షించబడ్డాయి.

# టెక్స్ టైల్ రంగం

**వ్యవసాయం నేర్చుకున్నాంక నాటి మనిషి ప్రదర్శించిన అద్భుత కళా నైపుణ్యం వస్త్రం నేయడం. మట్టి పిసికి అన్నదాత మన ఆకలి తీరిస్తే, బట్ట నేసి నేతన్నలు మన మానం కాపాడుతున్నారు. భారతదేశం నూలుకు పుట్టినిల్లయితే తెలంగాణను చేనేతకు స్వర్గంలా మా టీఆర్ఎస్ ప్రభుత్వం మార్చింది.**

## తెలంగాణా టెక్స్ టైల్, అపరల్ పాలసీ (టి-ట్యాప్) 2017-2022:

- టెక్స్ టైల్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం కొత్త వస్త్ర పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చింది.
- T-TAP 18.08.2017 నుండి 17.08.2022 వరకు వస్త్రోత్పత్తి రంగములో నూతన పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రవేశపెట్టబడింది.
- ఇప్పటికే ఉన్న యూనిట్లతో పాటు కొత్తగా ఏర్పటయ్యే యూనిట్లకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు టెక్స్ టైల్ , దుస్తుల విభాగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పాలసీ ఉద్దేశ్యం.
- ప్రభుత్వ ప్రోత్సాహకాల కోసం ఇప్పటివరకు 15 యూనిట్లు దరఖాస్తు చేశాయి. వివిధ స్థాయిలలో ఆ దరఖాస్తులు పరిశీలనలోఉన్నాయి. ఇప్పటివరకు రూ.71.03 కోట్లు రూపాయాలను ఈ పథకంలో టీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది.

## కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ (KMTP), వరంగల్‌లో ఏర్పాటు:

- ఫైబర్-టు-ఫ్యాషన్ డెవలప్‌మెంట్ కోసం 1190 ఎకరాల స్థలంలో వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ (KMTP)ను 2017 లో మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసింది. దేశంలో ఎక్కడాలేని విధంగా ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ పార్క్ గా దీన్ని ఏర్పాటుచేశాము.
- కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ తో రూ.3400.00 కోట్ల అంచనా పెట్టుబడి, 23,800 మంది కార్మికులకు ఉపాధి దొరికే అవకాశం ఉంది.
- ఇప్పటికే ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి.

## సిరిసిల్ల అపెరల్ పార్క్

- 60 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయబడుతోంది. మౌలిక సదుపాయాలు పూర్తయ్యే దశల్లో ఉన్నాయి.
- యాంకర్ యూనిట్ల కోసం ప్లగ్ అండ్ ప్లే భవనాలు నిర్మిస్తున్నారు.
- M/s టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, M/s గోకల్‌దాస్ ఇమేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ వస్త్ర తయారీదారులు పార్క్‌లో తమ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు.

## సిరిసిల్ల చేనేత పార్కు

- సిరిసిల్లలోని పెద్దూరు గ్రామంలో నేత పని కోసం గ్రూప్ వర్క్ షెడ్ యూనిట్లు ఏర్పాటు
- 88 ఎకరాల స్థలంలో 4416 పవర్‌లూమ్‌లు , 60 వార్పింగ్ మెషినరీలతో పాటు ఇతర సాధారణ సదుపాయాలతో కూడిన 50 పారిశ్రామిక షెడ్‌ల కోసం పనులు కొనసాగుతున్నాయి.

- "వర్కర్ టు ఓనర్" లక్ష్యాన్ని ప్రోత్సహించడం నేత కార్మికులను యజమానులుగా చేయడం ప్రధాన లక్ష్యం.

## మడికొండ టెక్స్ టైల్ పార్క్

- 60 ఎకరాల్లో పార్క్ అభివృద్ధి చేయబడింది.
- 600 కోట్ల రూపాయల పెట్టుబడితో మొత్తం 364 వీవింగ్ యూనిట్లు ఏర్పాటవుతున్నాయి. ఇందులో 120 యూనిట్లు ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించాయి. ఇతర యూనిట్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది.
- మొత్తం 364 యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించినంక దాదాపు 4000 మందికి పార్కులో ప్రత్యక్షంగా ఉపాధి దొరుకుతుంది.

## 2017 నుండి తెలంగాణాలో టెక్స్ టైల్ రంగంలో భారీ పెట్టుబడులు

- **వెల్‌స్పన్ గ్రూప్ (చందన్‌వెల్లి)_:** రూ. 1150 కోట్ల పెట్టుబడితో కార్పెట్ ఫ్లోరింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటులో ప్రత్యక్షంగా 1800 ఉద్యోగాల కల్పన. రూ.275 కోట్ల పెట్టుబడితో అడ్వాన్స్ డ్ టెక్స్ టైల్స్ కు సంబంధించిన 2వ ప్రాజెక్ట్ ప్రారంభించబడింది.

- **ప్రోక్టర్ & గ్యాంబుల్ (కొత్తూరు) :** రూ. 250 కోట్ల పెట్టుబడితో కొత్తూరులో బేబి డైపర్ ప్రాజెక్ట్ ప్రారంభించబడింది.

- **గణేశ ఎకోస్పియర్ (KMTP, వరంగల్)** :_రూ. 550 కోట్ల పెట్టుబడితో రీసైకిల్ చేయబడిన పాలిస్టర్ ఫైబర్ , నూలు ప్రాజెక్ట్ లు నిర్మాణదశలో ఉన్నాయి. 1000 మందికి ఉద్యోగ అవకాశం దొరుకుతుంది.

- **యంగ్ వన్ కార్పొరేషన్ (KMTP, వరంగల్)** : 12000 మందికి పైగా ఉపాధి పొందుతున్న గార్మెంటింగ్, టెక్నికల్ టెక్స్‌టైల్స్‌లో 8 యూనిట్ల ఏర్పాటుకు రూ. 840 కోట్ల పెట్టుబడి – త్వరలో నిర్మాణం ప్రారంభం.

- **కిటెక్స్ గ్రూప్** – KMTP వరంగల్, సీతారాంపూర్, రంగారెడ్డి జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ ఫైబర్ టు అపెరల్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి రూ. 2400 కోట్ల పెట్టుబడి. ఒక్కో క్లస్టర్‌లో 80% కంటే ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు ఉండబోతున్నారు. మొత్తంగా 11,000-నుంచి 12,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. KMTP ప్రాజెక్ట్ డిసెంబర్ 2022 నాటికి ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే పత్తిలో ఏటా 15% కంటే ఎక్కువ వాటానే ఈ రెండు యూనిట్లు వినియోగించుకుంటాయి.

- **గ్లోస్టర్ లిమిటెడ్ (KMTP, వరంగల్) :** 330 కోట్ల రూపాయల పెట్టుబడితో 3500 మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే మోడరన్ జ్యూట్ మిల్లు ఏర్పాటుకు MOU సంతకం చేయబడింది – త్వరలో నిర్మాణం ప్రారంభం.

- **MBG వస్తువులు (సిరిసిల్ల) :** 254 కోట్ల రూపాయల పెట్టుబడితో 3400 మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే మోడరన్ జ్యూట్ మిల్లు ఏర్పాటుకు అవగాహనా ఒప్పందం కుదిరింది – త్వరలో నిర్మాణం ప్రారంభం.

- **కాళేశ్వరం ఆగ్రో (కామారెడ్డి):** 303 కోట్ల రూపాయల పెట్టుబడితో 3600 మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే మోడరన్ జ్యూట్ మిల్లు ఏర్పాటుకు అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది - త్వరలో నిర్మాణం ప్రారంభం.

- **<u>గోకలదాస్ ఇమేజ్ (సిరిసిల్ల) :</u>** 75% మహిళా ఉద్యోగులతో 1000 మందికి ఉపాధి కల్పిస్తూ సిరిసిల్లలో ప్లగ్ అండ్ ప్లే మోడల్‌లో 500 మెషిన్ గార్మెంట్ ఎగుమతి యూనిట్‌ను ఏర్పాటు చేయడం. ఈ ప్లాంట్ ఏప్రిల్ 2022లో ప్రారంభం అవుతుంది.

- **<u>టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ (సిరిసిల్ల) :</u>** 75% మహిళా ఉద్యోగులతో 1600 మందికి ఉపాధి కల్పిస్తూ సిరిసిల్లలో ప్లగ్ అండ్ ప్లే మోడల్‌లో 800 మెషిన్ గార్మెంట్ ఎక్స్‌పోర్ట్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదిరింది. ఈ ప్లాంట్ డిసెంబర్ 2022లో ప్రారంభం అవుతుంది.

- **<u>తెలంగాణ స్పిన్నింగ్ ఇండస్ట్రీ ద్వారా విస్తరణ ప్రాజెక్టులు :</u>** గత 5 సంవత్సరాలుగా ప్రారంభించబడిన స్థానిక తెలంగాణ స్పిన్నింగ్ పరిశ్రమ ద్వారా విస్తరణ మరియు ఆధునికీకరణ ప్రాజెక్టులలో రూ. 300 కోట్ల పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.

## బయోటెక్నాలజీ రంగం:

అగ్రరాజ్యం అమెరికాకు జలుబు చేస్తే ప్రపంచానికి తుమ్ములు వస్తాయని అంటారు. కాని ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా ఇవాళ ప్రపంచం మొత్తం హైదరాబాద్ దిక్కే చూస్తోంది. ప్రాణాలు కాపాడే ఔషధాలను తయారుచేస్తున్న అపరసంజీవనీలా హైదరాబాద్ ను ప్రపంచం గుర్తిస్తోంది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇస్తున్న ప్రోత్సాహం, చేయూతతో బయో టెక్నాలజీ రంగంలో ఇక్కడి పరిశోధన సంస్థలు సరికొత్త అద్భుతాలు సృష్టిస్తున్నాయి.

- వైద్యరంగం ఇంత పురోగతి సాధించని వెనుకటి రోజుల్లోనే అంటే సుమారు 120 ఏళ్ల క్రితమే ప్రపంచాన్ని గడగడలాడించిన మలేరియాకు ఔషధాన్ని హైదరాబాద్ లోనే తయారుచేశారు.
- ఇక ఎన్నో రకాల వాక్సిన్ లకు హైదరాబాద్ పుట్టినిల్లు. పోలియో వాక్సిన్, హెపిటైటిస్-బి, రోటో వైరస్ లాంటి ప్రాణాంతక వ్యాధులకు హైదరాబాద్ లోనే వ్యాక్సిన్ లు తయారవడం మనందరికి గర్వకారణం.
- రెండేళ్ల క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనాకు వ్యాక్సిన్ తయారుచేయడానికి తెలంగాణ ప్రధానకేంద్రం కావడం మన అందరికీ గర్వకారణం.
- Covid -19 పై ప్రభావవంతంగా పనిచేస్తున్న భారత్ బయోటెక్ కంపెనీ వారి కోవాగ్జిన్ వ్యాక్సిన్ హైదరాబాద్ లో తయారుకావడం, దాన్ని ఇక్కడి నుంచే ప్రపంచదేశాలకు అందించి కోట్లాది ప్రాణాలు కాపాడడం యావత్ తెలంగాణ ప్రజలకు గర్వకారణం.
- బయో టెక్నాలజీ రంగంలో ప్రపంచ సంస్థలకు తెలంగాణ నిలయంగా మారింది. ప్రపంచంలోని ప్రముఖ బయో టెక్నాలజీ కంపెనీలు తమ పర్మినెంట్అడ్రస్ ను హైదరాబాద్ గా మార్చుకున్నాయి. Novartis, GSK, USP, Lonza Chemo, Jamp లాంటి విదేశీ సంస్థలతో పాటు Syngene, Biocon, Bharath Biotech, Sandoor లాంటి దేశీయ కంపెనీల అడ్డా హైదరాబాదే..

- రాష్ట్రానికి ఇంతటి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన మహనీయులందరికీ మా సెల్యూట్.
- ఈ మధ్యనే DiabetOmics అనే సంస్థ షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షను ఉమ్మి తో చేసేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన పరికరాన్ని (కిట్) ను ఆవిష్కరించింది.
- మేడ్చల్ జిల్లా లాల్ గడి మల్కపేట్, సిద్దిపేట జిల్లా కర్కపట్లలో సుమారు 1203 ఎకరాల్లో మూడు దశల్లో బయోటెక్ పార్క్ ను మా ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది. ఇంకో 200 ఎకరాలలో ఈ పార్క్ విస్తరణ కోసం భూసేకరణ చేస్తున్నాము.
- సరళతర అనుమతులు,పార్క్ పర్యవేక్షణ, నిర్వాహణ కోసం IALA స్టేటస్ కూడా ఇచ్చాము.
- ఈ రంగంలో సుమారు 9000 మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి.

## లైఫ్ సైన్సెస్ & ఫార్మా రంగం

తెలంగాణ రాష్ట్రం భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా కీలకమైన లైఫ్ సైన్సెస్ మరియు ఫార్మా క్లస్టర్‌గా తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నది

### కీలక గణాంకాలు

- తెలంగాణ రాష్ట్రంలోని లైఫ్ సైన్సెస్ రంగం సుమారు 6,400 కోట్ల (USD 850+ మిలియన్లు) కంటే ఎక్కువ విలువైన పెట్టుబడులను ఆకర్షించింది. గత ఏడాదిలో 34,000పైగా యువతకు అదనపు ఉపాధిని కల్పించింది
- ఇది మునుపటి సంవత్సరంలో ఈ రంగం ఆకర్షించిన పెట్టుబడి కంటే దాదాపు 200% ఎక్కువ. ఇది హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌కు పెరుగుతున్న ప్రాధన్యతను తెలియజేస్తుంది
- డా. రెడ్డీస్ లాబొరేటరీలు, MSN లైఫ్ సైన్సెస్, భారత్ బయోటెక్, పిరమల్ ఫార్మా, సింజీన్ ఇంటర్నేషనల్, లారస్ ల్యాబ్స్ మరియు మరెన్నో ప్రముఖ కంపెనీలు హైదరాబాద్‌లో నూతన పెట్టుబడులు పెట్టడం లేదా తమ కార్యకలాపాలను విస్తరింపజేయడం జరిగింది.

## COVID-19 కి సహకారం

- మహమ్మారి నేపథ్యంలో జీనోమ్ వ్యాలి యొక్క ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడింది, దేశంలోని చాలా మంది వ్యాక్సిన్ తయారీ కంపెనీలు ఈ క్లస్టర్‌కు చెందినవే.
- కోవాక్సిన్ మరియు కార్బెవాక్స్ - దేశీయంగా అభివృద్ధి చేసిన 3 వ్యాక్సిన్‌లలో 2 హైదరాబాద్‌కు చెందినవి. అలాగే భారతదేశంలో పిల్లల కోసం ఆమోదించబడిన రెండు వ్యాక్సిన్‌లు హైదరాబాద్‌కు చెందినవే.
- భారత్ బయోటెక్ 15-18 సంవత్సరాల వయస్సు గల వారికి 5 కోట్ల డోస్ కోవాక్సిన్ పంపిణీ చేస్తోంది, అయితే వారి ఇంట్రానాసల్ కోవిడ్-19 వ్యాక్సిన్, ఫేజ్-3 క్లినికల్ ట్రయల్స్ కోసం DCGI ఆమోదం పొందింది.
- బయోలాజికల్ E కోవిడ్-19 ను అడ్డుకునేందుకు దేశీయంగా అభివృద్ధి చేయబడిన ప్రోటీన్ సబ్ - యూనిట్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది.
- ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కంటే ఎక్కువ అదనపు డోస్‌లను పంపిణీ చేసే ప్రణాళికల కీలక భాగస్వామిగా జీనోమ్ వ్యాలి ముందుకుపోతున్నది.

# ఫార్మా పార్కులు మరియు ప్రభుత్వ ఇన్‌ఫ్రా ముఖ్యాంశాలు

## జీనోమ్ వ్యాలీ 2.0

- జీనోమ్ వ్యాలీ అనేక ఫార్మాస్యూటికల్ కంపెనీల విస్తరణకు అసరా నిలుస్తున్నది

- ప్రముఖ CRO అయిన సింజీన్ ఇంటర్నేషనల్ క్లస్టర్‌లో తన కార్యకలాపాలను విస్తరిస్తోంది.
- జర్మనీ - ఫార్మాస్యూటికల్ ఎక్సిపియెంట్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న ప్రధాన కార్యాలయం, DFE ఫార్మా, క్లోజర్ టు ది ఫార్ములేటర్ (C2F) పేరుతో తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది.
- జీనోమ్ వ్యాలీలో ప్రారంభమైన యపన్ బయో తమ విస్తరణను కోసం, పిరమల్ ఫార్మా నుండి 100 కోట్లకు పైగా పెట్టుబడిని సేకరించింది.
- పోరస్ లైఫ్ సైన్సెస్, సివిఆర్ లైఫ్ సైన్సెస్, దండు బయో సైన్సెస్ మరియు లారస్ సింథసిస్ వంటి కంపెనీలు క్లస్టర్‌లో దాదాపు 500 కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతున్నాయి.
- ICMR యొక్క జాతీయ జంతు వనరుల ఫెసిలిటీ జీనోమ్ వ్యాలిలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం దీని కోసం సుమారు 100 ఎకరాలను ఉచితంగా అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది.
- గౌరవనీయ ఆరోగ్య మంత్రి ఫెర్నాండో రూయిజ్ నేతృత్వంలోని కొలంబియా 34 మంది సభ్యుల ప్రతినిధి బృందానికి తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇచ్చింది, జీనోమ్ వ్యాలిని విజయవంతమైన కేస్ స్టడీగా హైలైట్ చేసింది.
- తెలంగాణ ప్రభుత్వం జీనోమ్ వ్యాలిలో బయోఫార్మా హబ్ (బి-హబ్)ని కూడా ఏర్పాటు చేస్తోంది, ఇది భారతదేశంలోనే మొట్టమొదటి గ్రోత్-ఫేజ్ సెంటర్ మరియు బయోఫార్మా స్కేల్-అప్ మ్యాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ, దీని నిర్మాణం ఇప్పటికే ప్రారంభించబడింది. రానున్న 12 నెలల్లో దీని నిర్మాణం పూర్తి అవుతుంది. బయోఫార్మా రంగంలో తెలంగాణ తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడంలో బి-హబ్ సహాయం చేస్తుంది.

## మెడికల్ డివైసెస్ పార్క్

- 2017లో ప్రారంభించబడిన మెడికల్ డివైజెస్ పార్క్, దేశంలోని ప్రముఖ వైద్య పరికరాల తయారీ కంపెనీల గమ్యస్థానంగా మారింది
- 302 ఎకరాల విస్తీర్ణంలో 50 శాతానికి పైగా వివిధ కంపెనీలకు కేటాయించబడింది.

- పార్క్‌లో ఇప్పుడు 50కి పైగా కంపెనీలు తమ తయారీ మరియు R&D యూనిట్‌లను ఏర్పాటు చేశాయి, మొత్తం రూ. 1500 కోట్ల పెట్టుబడితో, మొత్తం 7,000 ప్రత్యక్ష ఉద్యోగాలకు ఉపాధి కల్పిస్తోంది.
- పార్క్‌లో ఇప్పటికే 7 కంపెనీలు ప్రారంభించబడ్డాయి
- మెడ్‌ట్రానిక్, బి-బ్రాన్ మొదలైన పెద్ద కంపెనీలు కూడా ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాయి.
- S3V వాస్కులర్ టెక్నాలజీస్ తెలంగాణ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హై ఎండ్ న్యూరో & కార్డియాక్ మెడికల్ డివైజ్‌లను తయారు చేసేందుకు రూ. 250 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. ప్రతిపాదిత సదుపాయం 500 ప్రత్యక్ష & 250 పరోక్ష ఉపాధి అవకాశాలను అందిస్తుంది.

## హైదరాబాద్ ఫార్మా సిటీ

- హైదరాబాద్ ఫార్మా సిటీ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటి. 19,333 ఎకరాల్లో విస్తరించి, 10,405 ఎకరాలు (SDC ద్వారా నిర్ధారించబడింది) సేకరించబడింది.
- ఈ ప్రాజెక్టున్న జాతీయ మరియు అంతర్జాతీయ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ క్లస్టర్‌ను భారత ప్రభుత్వం నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (NIMZ)గా గుర్తించింది.
- ఫార్మాస్యూటికల్ వాల్యూ చెయిన్ కోసం స్మార్ట్, ఇన్నోవేటివ్, ఎకో-సెన్సిటివ్ & సస్టైనబుల్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ క్లస్టర్ గా హైదరాబాద్ ఫార్మా సిటీని, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.
- ఈ ప్రాజెక్ట్ 64,000 కోట్ల రూపాయల పెట్టుబడిని అకర్షించే అవకాశం ఉన్నది

- 5,60,000 ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలను కలుగుతాయి.
- క్లస్టర్‌లో భాగంగా ISB మరియు IIIT తరహాలో ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నాము
- తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ ఫార్మా సిటీ (HPC) ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న గ్రామాల యువతకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది.
- HPC కోసం భూమిని అందించిన కుటుంబానికి ఒక ఉద్యోగాన్ని అందించాలనే లక్ష్యంతో శిక్షణా కార్యక్రమం ప్రారంభించబడింది. రెండు బ్యాచ్‌ల శిక్షణ పూర్తయింది మరియు వీలైనంత ఎక్కువ మంది అర్హులైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ శిక్షణ అభ్యర్థులకు ఉచితంగా అందించబడుతోంది అభ్యర్థులకు స్టైఫండ్, రవాణా మరియు ఆహారం అందించబడుతున్నాయి. నగరంలోని ప్రముఖ ఫార్మా కంపెనీలతో ప్లేస్‌మెంట్లు ఇవ్వనున్నాము.

# ఫుడ్ ప్రాసెసింగ్ రంగం

## తెలంగాణ ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు (TSFPZ)

తెలంగాణ సమగ్రాభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఏదో ఒక్క రంగాన్ని ప్రాధాన్యతలా ఎంచుకోకుండా అన్ని రంగాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వం పనిచేస్తోంది. అపరభగీరథుడిలా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పూర్తిచేసిన నీటి పారుదల ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ పథకాలతో తెలంగాణలోని ప్రతీ అంగుళానికి సాగునీరు అందుతోంది. దీంతో పాటు వ్యవసాయానికి కేసీఆర్ గారు అందిస్తోన్న ప్రోత్సాహంతో ఇవాళ రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూమి కొత్తగా సాగులోకి వచ్చింది. వ్యవసాయ రంగంలో భారీగా ఉత్పత్తి పెరిగింది. రైతులు ఆధునిక సాంకేతికత, ఉత్తమ పద్ధతులను అవలంబించడం, సుస్థిర వ్యవసాయంతో ఆహార భద్రతకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో గౌరవనీయ ముఖ్యమంత్రి కెసియార్ గారు రైతుల కోసం ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జొన్ల ఏర్పాటును ప్రాతిపాదించారు.

అందుకు అనుగుణంగా ఆహార వ్యవసాయ రంగంలో వేగవంతమైన పారిశ్రామికీకరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. స్థానిక వ్యవసాయోత్పత్తుల డిమాండ్, ఉత్పత్తి అధారంగా తెలంగాణ ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లను (TSFPZ) టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది.

1) ప్రతి జిల్లాలో కనీసం 500 ఏకరాల్లో ఒక TSFPZ ఏర్పాటుచేయాలని కేబినెట్ నిర్ణయించింది.
2) గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్లు 91 ప్రాంతాల్లో భూమిని గుర్తించారు. తొలి దశలో ప్రాసెసింగ్ జోన్ల ఏర్పాటు కోసం తొలిదశలో గుర్తించిన 14 ప్రాంతాలు:-

| క్ర.సం | గ్రామం | మండలం | జిల్లా | పూర్వ జిల్లా |
|---|---|---|---|---|
| 1 | లింగంపల్లి | సదాశివనగర్ | కామారెడ్డి | నిజామాబాద్ |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | ఒగులాపూర్ | చిగురుమామిడి | కరీంనగర్ | కరీంనగర్ |
| 3 | నర్మల | గంబీరావుపేట మాచారెడ్డి | సిరిసిల్ల రాజన్న | కరీంనగర్ |
| 4 | బుద్దకాలన్ | బెల్లంపల్లి | మంచిర్యాల | ఆదిలాబాద్ |
| 5 | బాసర | నిర్మల్ | బాసర | ఆదిలాబాద్ |
| 6 | కంబాలపూర్ | వనపర్తి | శ్రీరంగాపూర్ | మహాబూబ్ నగర్ |
| 7 | కంసంపల్లి | దామరగిద్ద | నారాయణపేట | మహాబూబ్ నగర్ |
| 8 | హన్వాడ | హన్వాడ | మహబూబ్ నగర్ | మహాబూబ్ నగర్ |
| 9 | సర్వారెడ్డిపల్లి | వంగూరు | నాగర్ కర్నూల్ | మహాబూబ్ నగర్ |
| 10 | వర్గల్ | వర్గల్ | సిద్ధిపేట | మెదక్ |
| 11 | ఘన్‌పూర్ | తూప్రాన్ | మెదక్ | మెదక్ |
| 12 | వెంకటాపూర్ | మునిపల్లి/ కోహీర్ | సంగారెడ్డి | మెదక్ |
| 13 | ఆళ్లగడప | మిర్యాలగూడ | నల్గొండ | నల్గొండ |
| 14 | అర్కతల | నవాబుపేట | వికారాబాద్ | రంగారెడ్డి |

3) ఈ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ల మాస్టర్ ప్లానింగ్, లేఅవుట్ ప్రిపరేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనుల అమలును పర్యవేక్షించడానికి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ను నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం ఎంపిక చేసింది.

4) చివరి తేదీ 31.7.2021లో ఔత్సాహిక పెట్టుబడిదారుల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (EOI) కోసం TSIIC పిలుపునిచ్చింది. 33 జిల్లాల్లో 9797.02 ఎకరాల కోసం (1496) EOI దరఖాస్తులను స్వీకరించింది.

5) TS iPASS తో 15 రోజుల్లో అన్ని అనుమతులు జారీ చేయబడతాయి.

6) ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్స్ మరియు TSFPZల కార్యకలాపాలు, నిర్వహణ కోసం అన్ని TSFPZలు సంబంధిత శాఖలుపంచాయత్ రాజ్,MA&UD ద్వారా TSIIC-IALAలుగా గుర్తించబడతాయి.

7) ఇప్పటికే 6 పూర్వపు జిల్లాలను కవర్ చేస్తున్న 9 ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్ & లేఅవుట్ పూర్తయింది.

| క్ర.సం | జిల్లా | ప్రదేశం | పూర్వ జిల్లా | విస్తీర్ణం ఎకరాలలో |
|---|---|---|---|---|
| 1 | కామారెడ్డి | లింగంపల్లి | నిజామాబాద్ | 675.02 |
| 2 | కరీంనగర్ | ఒగులాపూర్ | కరీంనగర్ | 1289.06 |
| 3 | రాజన్న - సిరిసిల్ల | నర్మల | కరీంనగర్ | 657.08 |
| 4 | మంచిర్యాల | భుద్దకాలన్ | ఆదిలాబాద్ | 355.03 |
| 5 | నిర్మల్ | బాసర | ఆదిలాబాద్ | 620.26 |
| 6 | నాగర్ కర్నూల్ | సర్వారెడ్డిపల్లి | మహబూబ్ నగర్ | 412.00 |
| 7 | సిద్దిపేట | వర్గల్ | మెదక్ | 1457.00 |
| 8 | వికారాబాద్ | అర్కతల | రంగా రెడ్డి | 403.00 |
| | | | మొత్తం...... | 5868.45 |

(5) TSFPZలలో ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రారంభించబడ్డాయి :-

| **క్ర.సం** | **జిల్లా** | **ప్రదేశం** | **విస్తీర్ణం ఎకరాలలో** |
|---|---|---|---|
| 1 | కామారెడ్డి | లింగంపల్లి | 675.02 |
| 2 | రాజన్న - సిరిసిల్ల | నర్మల | 657.08 |
| 3 | మంచిర్యాల | భుద్దకాలన్ | 355.03 |
| 4 | సిద్దిపేట | వర్గల్ | 1457.00 |
| 5 | నాగర్ కర్నూల్ | సర్వారెడ్డిపల్లి | 412.00 |

- ఆగస్టు 2021లో రాష్ట్రం ఆమోదించిన కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీకి అద్భుతమైన స్పందన వచ్చింది.
- జహీరాబాద్‌లోని గోవింద్‌పూర్‌లో రూ. 400 కోట్ల పెట్టుబడితో Hatsun Agro Pvt Limited ద్వారా భారతదేశంలో అతిపెద్ద ఐస్క్రీమ్ తయారీ కర్మాగారం నిర్మాణాన్ని పూర్తి చేసింది. జూన్ మొదటి వారంలో ప్లాంట్ ప్రారంభోత్సవం జరగనుంది.
- సిద్ధిపేటలోని వర్గల్‌లో డెవలప్ చేస్తున్న డెయిరీ క్లస్టర్‌లో రూ. 500 కోట్ల పెట్టుబడితో తెలంగాణలో తమ అతిపెద్ద మిల్క్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లలో ఒకదానిని నెలకొల్పేందుకు అమూల్ రాష్ట్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.
- మార్స్ పెట్‌కేర్ సిద్ధ్‌పేట జిల్లాలో తమ ప్రస్తుత పెట్‌ఫుడ్ ప్లాంట్‌ను విస్తరించేందుకు రూ. 500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు హామీ ఇచ్చింది. మరో రూ. 500 కోట్ల పెట్టుబడితో ఫేజ్ 2 కూడా కట్టుబడి ఉంది
- కోకాకోలా రాబోయే వారాల్లో బండ తిమ్మాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో తమ రూ. 1,000 కోట్ల పెట్టుబడులతో తన కంపెనీ కి శకుస్థాపన చేయనుంది

- అనేక పెద్ద దేశీయ మరియు అంతర్జాతీయ సంస్థలతో సంభాషణలు అధునాతన దశలో ఉన్నాయి మరియు రాబోయే నెలల్లో మరో రూ. 2,000 కోట్లకు సంబంధించిన ప్రకటనలు త్వరలో వెలుబడుతాయి.
- సిరిసిల్లాలోని MMRలో ప్రపంచంలోనే అతిపెద్ద పూర్తి సమగ్ర మంచినీటి ఆక్వాహబ్‌కు ప్రణాళిక చేయబడింది. ఆక్వాహబ్‌లో పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్రం ఇప్పటికే 2,500 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబలులలతో ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.
- బండ తిమ్మాపూర్ మరియు తుంకి బొల్లారంలో పెట్టుబడిదారులకు రెండు కొత్త ప్రత్యేక ఆహార ప్రాసెసింగ్ ఆధారిత పారిశ్రామిక ప్రాంతాలు తెరవబడ్డాయి. గత సంవత్సరంలో 60 మధ్యతరహా మరియు పెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఈ పార్కులలో భూమి పొట్లాలను కేటాయించారు, మొత్తం రూ. 2,300 కోట్ల పెట్టుబడి మరియు మొత్తం 20,000 మందికి ఉపాధి లభించింది

## ఏరోస్పేస్ & డిఫెన్స్ రంగం:

1960 నుంచి ఇక్కడ ఉన్న డిఫెన్స్ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థల బలాన్ని నేపథ్యంగా చేసుకుని హైదరాబాద్ నగరాన్ని డిఫెన్స్ మరియు ఏరోస్పేస్ రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. భారతదేశంలోని అత్యంత ఆకర్షణీయమైన ఏరోస్పేస్ డిఫెన్స్ పెట్టుబడుల గమ్యస్థానంగ తెలంగాణ మారింది రాష్ట్ర ప్రభుత్వం ఏరోస్పేస్ డిఫెన్స్ రంగాన్ని ఒక ప్రధాన్యతా రంగంగా గుర్తించి, ఈ రంగం యొక్క అభివృద్ధికి

తీసుకువచ్చిన పాలసీలు, కల్పించిన మౌలిక వసతుల వలన అపూర్వమైన వృద్ధిని సాధించింది. ఇప్పటికే తెలంగాణలో ఉన్న సుమారు వెయ్యికి పైగా రక్షణ రంగ ఎంఎస్ఎంఈ తోడుగా ఏరోస్పేస్ డిఫెన్స్ సెక్టార్ ని మరింత బలమైన పరిశ్రమగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ts-ipass పాలసీతో పాటు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల్లో అగ్రస్థానాన్ని నిలిచేలా చేయడం, అంతర్జాతీయ స్థాయి ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ మౌలిక వసతుల కల్పన, ఈ రంగంలో ఇన్నోవేషన్, స్టార్ట్ అప్ ఈకోసిస్టమ్ ను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా తెలంగాణకు భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి.

ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి అమెరికా, యుకె, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ మరియు అనేక ఇతర దేశాలకు చెందిన ప్రపంచ స్థాయి మల్టీనేషనల్ కంపెనీలు హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాయి. లాక్ హీడ్ మార్టిన్, బోయింగ్, జీఈ వంటి కంపెనీలు ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి ఫైనాన్షియల్ టైమ్స్ ప్రకటించిన ఏయిరో స్పేస్ మరియు డిఫెన్స్ ఫ్యూచర్ సిటీ ర్యాంకుల్లో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. పౌర విమానయాన శాఖ తెలంగాణను బెస్ట్ స్టేట్ కేటగిరీలో 2020, 2018 సంవత్సరాలలో అవార్డులను సైతం ఇచ్చింది.

## రాష్ట్రంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ మౌలిక సదుపాయాలు

హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ప్రత్యేక ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పార్కులను కలిగి ఉంది.

## ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ సెక్టార్ కోసం ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్కులు:

1) ఆదిబట్ల ఏరోస్పేస్ SEZ.
2) నాదర్‌గుల్ ఏరోస్పేస్ పార్క్.
3) GMR ఏరోస్పేస్ SEZ.
4) అదానీ ఏరోస్పేస్ పార్క్.
5) హార్డ్ వేర్ పార్క్ 1 మరియు 2 (ప్రధానంగా A&D సంస్థలచే ఆక్రమించబడింది).
6) ఇ-సిటీ (ఏవియానిక్స్ మరియు డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ సంస్థలను ఆకర్షిస్తోంది).
7) ఇబ్రహీంపట్నంలో TSIIC కాంపోజిట్ పార్క్.

పరిశ్రమ నుండి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి త్వరలో కొత్త ఏరోస్పేస్ పార్క్ మరియు ప్రత్యేక డిఫెన్స్ పార్క్ ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించబడింది. ప్రతిపాదిత ఏరోస్పేస్ పార్క్ కోసం ఎలిమినేడులో భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోంది.

## స్కిల్లింగ్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటు

ఏరోస్పేస్ రంగానికి చాలా ఎక్కువ నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరం అవుతాయి. ఏవియేషన్, ఏరోస్పేస్ మరియు అనుబంధ రంగాలలో ప్రాథమిక మరియు అధునాతన నైపుణ్యాన్ని అందించడానికి రాష్ట్రం UK ఆధారిత క్రాన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయం, ఫ్రెంచ్ ఏరోస్పేస్ అకాడమీ-ఏరోకాంపస్ అక్విటైన్ మరియు US ఆధారిత ఎంబ్రీ రిడిల్ విశ్వవిద్యాలయంతో ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర స్కిల్లింగ్ ఏజెన్సీ- తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) కూడా A&D సెక్టార్‌లో స్థానిక నియామకాల కోసం నైపుణ్య కార్యక్రమాలను అందించడానికి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే OEMలతో కలిసి పనిచేస్తున్నది. పరిశ్రమ యొక్క నైపుణ్యం మరియు R&D అవసరాలకు తోడ్పాటు అందించడానికి హైదరాబాద్‌లో ప్రత్యేక ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని కూడా రాష్ట్రం ప్రణాళికలు వేస్తోంది.

- ప్రాట్ మరియు విట్నీ మరియు CFM భారతదేశంలో తమ సంబంధిత ఏరో ఇంజిన్ శిక్షణా కేంద్రాలను హైదరాబాద్‌లో స్థాపించాయి.
- TATA అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఏరోస్ట్రక్చర్స్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించింది
- అదానీ గ్రూప్ హైదరాబాద్‌లో కాంపోజిట్స్‌లో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది.
- కళ్యాణి గ్రూప్ RF మరియు మైక్రోవేవ్ టెక్నాలజీలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేసింది

## ఇన్నోవేషన్

తెలంగాణ బలమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను కలిగి ఉంది, దీంతో అనేక ప్రముఖ ఏవియేషన్ మరియు ఏరోస్పేస్ కంపెనీలను రాష్ట్రం ఆకర్షించింది. టిహబ్ రెండు ప్రతిష్టాత్మకమైన బోయింగ్ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించింది

- బోయింగ్ హోరైజన్ X, బోయింగ్ బిల్డ్ ద్వారా  హైదరాబాద్‌లో సుమారు 80 స్టార్టప్‌ల నుండి భాగస్వామ్యాన్ని ఆకర్షించింది.
- T-hub కాలిన్స్ ఏరోస్పేస్ మరియు ప్రాట్& విట్నీ కోసం ఇన్నోవేషన్ ప్రోగ్రామ్‌లను కూడా నిర్వహించింది
- డిఫెన్స్ సంబంధిత స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క డిఫెన్స్ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్ అయిన IDEXతో టి-హబ్ కూడా భాగస్వామ్యం కలిగి ఉంది.
- ఎయిర్‌బస్ యొక్క ఇన్నోవేషన్ వింగ్ తో తెలంగాణ ప్రభుత్వంతో ఏవియేషన్ మరియు అనుబంధ రంగాల కోసం ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది.

## ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ లో కొనసాగుతున్న కార్యకలాపాలు

### ఏరో స్ట్రక్చర్స్

బోయింగ్ AH-64 Apache హెలికాప్టర్లు, బోయింగ్ CH-47 చినూక్ హెలికాప్టర్లు, లాక్హీడ్ మార్టిన్ C130 J సూపర్ హెర్క్యులస్ రవాణా విమానం, సికోర్స్కీ S-92 హెలికాప్టర్ల కోసం పూర్తి ఫ్యూసేలాజ్ లు మరియు ప్రధాన ఏరోస్ట్రక్చర్‌లు మరియు లాక్‌హీడ్ మార్టిన్ F-16 ఫైటింగ్ ఫాల్కన్ యుద్ధ విమానాల కోసం వింగ్స్ నేడు హైదరాబాద్ నుండి తయారు చేయబడి ఎగుమతి చేయబడుతున్నాయి.

ఇజ్రాయెల్ ఆధారిత OEMలు, JV తయారీ యూనిట్లు మరియు నగరం నుండి అనేక ఉత్పత్తులను చేస్తున్నాయి. ఇతర ప్రధాన OEMలలో ఎయిర్‌బస్, రోల్స్ రాయిస్, రేథియాన్, BAE ఏరోస్పేస్, పిలాటస్, RUAG, Cobham, Thales, Ametra, Alcan, Belcan IAI, రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ELBIT సిస్టమ్‌లు మొదలైనవి నగరంలో తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. మరియు ఏరోస్పేస్ రంగంలో VEM, ఆస్ట్రా మైక్రోవేవ్, MTAR, న్యూకాన్, అనంత్, SEC, అపోలో మైక్రోసిస్టమ్స్, జెన్, జెటాటెక్, రఘువంశీ, ఆజాద్, గౌరా, ఆరన్1 మొదలైనవి కూడా ఉన్నాయి.

సెప్టెంబర్ 2021 నెలలో, TATA బోయింగ్ తమ హైదరాబాద్ ఫెసిలిటీలో తయారు చేసిన 100వ అపాచీ హెలికాప్టర్ ఫ్యూజ్‌లేజ్‌ని బోయింగ్ USకు డెలివరీ చేసింది.

TATA లాక్‌హీడ్ మార్టిన్ హైదరాబాద్‌లో తయారు చేయబడిన C136J సూపర్ హెర్క్యులస్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల యొక్క 150వ ఎంపెనేజ్‌ను డెలివరీ చేసింది.

### ఏరో ఇంజన్లు

దేశంలోనే హైదరాబాద్ ప్రధాన ఏరో ఇంజన్ హబ్‌గా కూడా రూపుదిద్దుకుంటోంది. ఏరో ఇంజిన్ విభాగంలోని గ్లోబల్ లీడర్‌లు, GE మరియు SAFRAN రెండూ హైదరాబాద్‌లో తమ ఏరో ఇంజిన్ తయారీ కేంద్రాలను స్థాపించాయి. ఏరో ఇంజిన్ లీడర్లు ప్రాట్ మరియు విట్నీ మరియు CFM భారతదేశంలోని వారి ఏకైక ఇంజిన్ శిక్షణా కేంద్రాలను హైదరాబాద్‌లో కలిగి ఉన్నాయి.

## MRO

హైదరాబాద్ GMR ఏరోటెక్నిక్ మరియు ఎయిర్ ఇండియా ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా నిర్వహించబడుతున్న రెండు ప్రధాన MROలకు కేంద్రంగా ఉన్నాయి. రెండూ పౌర విమానాలకు సేవలు అందిస్తున్నాయి

## ఇంజనీరింగ్, R&D మరియు శిక్షణ

ప్రాట్ మరియు విట్నీ, CFM, హనీవెల్, కాలిన్స్ ఏరోస్పేస్, SAAB, BECAN, Axiscades పెద్ద ఇంజనీరింగ్ మరియు డిజైన్ బృందాలను ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ టెక్నాలజీలపై పని చేస్తున్నాయి. Cyient, TCS, Tech Mahindra, Belcan, Axiscades మొదలైన ప్రముఖ IT మరియు ఇంజనీరింగ్ సంస్థలు గ్లోబల్ ఏరోస్పేస్ మేజర్‌ల కోసం తమ ఇంజనీరింగ్ మరియు డిజిటల్ సవాళ్లపై పని చేస్తూ హైదరాబాద్‌లో పెద్ద బృందాలను నిమగ్నం చేశాయి.

## స్పేస్ సెక్టార్

రక్షణ మరియు పౌర విమానయానంతో పాటు, హైదరాబాద్ అంతరిక్ష రంగానికి చెందిన కార్యక్రమాలకు గణనీయంగా దోహదం చేస్తుంది. ఇస్రో యొక్క మార్స్ ఆర్బిటల్ మిషన్‌లో దాదాపు 30% హైదరాబాద్ పర్యావరణ వ్యవస్థ ద్వారా అందించబడింది. MATR, వెంకటేశ్వర ఏరోస్పేస్, అనంత్ టెక్నాలజీస్ వంటి స్థానిక సంస్థలు అంతరిక్ష రంగంలో స్థిరపడిన క్రీడాకారులు. ధృవ స్పేస్ మరియు స్కైరూట్ ఏరోస్పేస్ హైదరాబాద్ నుండి ఆశాజనకమైన స్పేస్ స్టార్టప్‌లుగా ఉన్నాయి.

## డ్రోన్స్ మరియు UAVS

డ్రోన్ టెక్నాలజీలను ఉపయోగించి తయారీ, టెస్టింగ్ మరియు సర్టిఫికేషన్, శిక్షణల కోసం సొంత డ్రోన్ పాలసీతో వచ్చిన మొదటి రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి. రాష్ట్రం వ్యవసాయం, మైనింగ్, దోమల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, నిఘా మొదలైన వాటిలో డ్రోన్ వినియోగంలో పైలట్‌లను చురుకుగా ప్రోత్సహించింది, ఇది స్థానిక పరిశ్రమలు మరియు ఈ రంగంలో పనిచేస్తున్న స్టార్టప్‌లను ప్రోత్సహించింది.

తెలంగాణ ప్రభుత్వం మరియు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ చేపట్టిన "మెడిసిన్స్ ఫ్రమ్ స్కై" ప్రాజెక్ట్‌లో భాగంగా భారతదేశంలో మొదటి బియాండ్ విజువల్ లైన్ ఆఫ్ సైట్ (BVLOS) డ్రోన్ విమానాన్ని గౌరవ పౌర విమానయాన మంత్రి సెప్టెంబర్ 2021లో ప్రారంభించారు. ఈ అభివృద్ధి చెందుతున్న రంగం నుండి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడానికి డ్రోన్ తయారీ మరియు టెస్టింగ్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రం పరిశీలిస్తోంది.

## ఎలక్ట్రిక్ వాహన రంగం

ప్రపంచప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యం ఇంధన ధరల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహన రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నది. పాలసీ పరమైన ప్రోత్సాహం, స్థానిక తయారీని ప్రోత్సహించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా తెలంగాణ దేశంలోనే విద్యుత్ వాహన విప్లవానికి నాయకత్వం వహించేందుకు సిద్ధం అవుతున్నది.

**తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికల్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ 2020-2030 (EV & ESS పాలసీ)** అక్టోబర్ 2020లో ప్రారంభించబడింది. ఈ పాలసీ స్థానిక తయారీని ప్రోత్సహించడానికి, EVల డిమాండ్, వాటి వినియోగం పెంచడానికి మరియు రాష్ట్రంలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రోత్సాహకాలను అందిస్తుంది.

- సుమారు 10,000 EV అమ్మకాలతో తెలంగాణలో ఈవి వాహనాలకు మంచి స్పందన వస్తున్నది.
- TSREDCO రాబోయే 3 సంవత్సరాలలో PPP మోడల్‌లో 600 కొత్త ఛార్జింగ్ స్టేషన్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి యోచిస్తోంది.
- కొత్త IT భవనాలు 25% పార్కింగ్ స్థలాలకు EV ఛార్జింగ్ కోసం సదుపాయాన్ని అందించడానికి అవసరం అయిన ఏర్పాటు చేయాడాన్ని తప్పనిసరి చేయబడినది. 15 నెలలలో ఇప్పటికే ఉన్న IT భవనాలకు కూడా అదే విధంగా చేయడం జరుగుతుంది
- తెలంగాణ ఇప్పటివరకు ఈ రంగంలో 8700 మందికి పైగా ఉపాధి అవకాశాలతో, 5800 కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించింది.
- Olectro, Mytrah, Triton EV, LiteAuto, Exicom, Kusalava, Charge XO, Cygni Energy, Tecchren Batteries వంటి అనేక కంపెనీలు, Gayams Motors మరియు Godi Energy వంటి స్వదేశీ కంపెనీలతో పాటు తమ తయారీ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నాయి.

- ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (AEAI) ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రీ-సర్టిఫికేషన్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తోంది.
- EVలు, ESS మరియు వాటి భాగాల తయారీని ప్రోత్సహించడానికి రాష్ట్రం 2 ఈవి తయారీ క్లస్టర్‌లను గుర్తించింది.
- దివిటిపల్లి న్యూ ఎనర్జీ పార్క్ 340 ఎకరాల్లో విస్తరించి ఉంది
- సీతారామ్పూర్ , జహీరాబాద్ 1500 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి

## లాజిస్టిక్స్ రంగం

COVID-19 తర్వాత, గ్లోబల్ లాజిస్టిక్స్ మార్కెట్ 17.6% వార్షిక వృద్ధితో 2,734 బిలియన్ డాలర్ల నుండి 3,215 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది. ఇతర దేశాలతో పోల్చినప్పుడు భారతదేశంలో లాజిస్టిక్స్ పైన ఖర్చు అధికంగా ఉన్నది. రవాణాపైన అధికంగా ఖర్చు చేయడం ద్వారా ఉత్పత్తులను అధిక ధరకు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. తక్కువ ధరలకు ప్రజలకు ఉత్పత్తులను అందించాలంటే లాజిస్టిక్స్ రంగంపైన ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం ఉన్నది. ఇంతటి ప్రధాన్యత కలిగిన ఈ రంగంపైన తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. దేశ ఎగుమతుల్లో

తెలంగాణ 5వ స్థానంలో నిలిచింది. Google, Amazon, Microsoft, Apple మరియు Facebook, IKEA, ఇతర భారీ ఫార్మా లైఫ్ సైన్సెస్ కంపెనీల వంటి వివిధ పారిశ్రామిక రంగాలలో భారీ పెట్టుబడులు రావడంతో, రాష్ట్రంలో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్న ICD, CFS లు, ఎయిర్ కార్గో సౌకర్యాలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. పెట్టుబడి అనుకూల విధానాలతో నాణ్యమైన రోడ్ నెట్‌వర్క్ అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన కారణంగా హైదరాబాద్ నగరం ముఖ్యమైన పెట్టుబడి గమ్యస్థానంగా మారుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో దాదాపు 170 మిలియన్ టన్నుల కార్గో నిర్వహణ కొనసాగుతున్నది.

## లాజిస్టిక్స్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం కార్యక్రమాలు

- 2017-2020 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని గిడ్డంగుల రంగం 44% CAGRతో బలమైన వృద్ధిని సాధించింది. హైదరాబాద్‌లో వేర్‌హౌసింగ్ సెక్టార్‌లో ఇ-కామర్స్, రిటైల్ మరియు ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (FMCG), ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ డ్యూరబుల్స్ (FMDC) పరిశ్రమలు ఉన్నాయి.
- GMR ఎయిర్ కార్గో కాంప్లెక్స్ 14,500 చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని కలిగి ఉంది, వార్షికంగా 1,50,000 MT కార్గో నిర్వహించగల సామర్థ్యం ఉంది.

## PPP మోడ్‌లో లాజిస్టిక్స్‌లో HMDA పెట్టుబడులు -

- ORR మంగళపల్లి వద్ద ANCON లాజిస్టిక్స్ పార్క్
- HMDA ట్రక్ డాక్ లాజిస్టిక్స్ పార్క్ గిడ్డంగులు, 500 ట్రక్కుల కోసం పార్కింగ్, కోల్డ్ స్టోరేజ, డార్మిటరీ, రెస్టారెంట్లు, ఆఫీస్ స్పేస్, ఇంధన స్టేషన్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆటోమొబైల్ సర్వీస్ సెంటర్‌లను అందిస్తుంది.

## రాష్ట్రంలో ఉన్న ప్రధాన గిడ్డంగుల ప్రాజెక్టులు

GMR-ESR, Zero mile warehousing All Cargo logistics & Industrial parks, Raheja Industrial Park, Musaddilal ప్రాజెక్ట్‌లు Stellar Value Chain, Reliance Rretail, Flipkart, Amazon, Big Basket వంటి కంపెనీలు తెలంగాణలో వేర్‌హౌస్ లను కలిగి ఉన్నాయి. ఇతర అంతర్జాతీయ కంపెనీలు Deutsche Post DHL Kuehne+Nagel, The Maersk Group, DB Schenker Logistics, H.Robinson, DSV Global Transports And Logistics, Panalpina, United Parcel Services (UPS), Supply Chain Solutions, Geodis వంటి వాటికి సైతం వేర్ హౌస్ సౌకర్యాలున్నాయి.

## లాజికస్టిక్స్ రంగం- కేంద్ర సహాయానికి విజ్ఞప్తులు

కోవిడ్ అనంతర పరిస్థితులు లాజిస్టిక్ రంగ వృద్ధికి అపారమైన అవకాశాలు ఉంటాయన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక కారిడార్లు, డ్రై పోర్ట్‌లు, MMLP మల్టిమోడల్ లాజిస్టిక్స్ పార్క్స్, స్పెషలైజ్డ్ వేర్‌హౌస్‌లు మరియు ఇతర లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రోడ్ నెట్‌వర్క్ కనెక్టివిటీని పెంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నది.. రాష్ట్రం ల్యాండ్ లాక్ అయినందున, రాష్ట్రం నుండి ఎగుమతులను పెంచడానికి కార్గో రైలు నెట్ వర్క్‌ను మంజూరు చేయాలని, హైదరాబాద్‌ను ఉత్తర-దక్షిణ సరుకు రవాణా కారిడార్‌కు అనుసంధానించాలని భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. హైదరాబాద్ -విజయవాడ కారిడార్‌లో భాగంగా హైదరాబాద్ - నాగ్‌పూర్ కారిడార్, హుజూరాబాద్, హైదరాబాద్ - బెంగళూరు కారిడార్‌లో జడ్చర్ల - గద్వాల్ - కొత్తగూడ నోడ్‌ల కింద మంచిర్యాల వద్ద అదనపు నోడ్‌లను మంజూరు చేయాలని, వీటికోసం రూ. 5000 కోట్లు కేటాయించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

హైదరాబాద్ ఫార్మా సిటీ మరియు జహీరాబాద్ NIMZ, జహీరాబాద్ - నాగ్‌పూర్ కారిడార్ యొక్క ఆమోదించబడిన నోడ్‌లలో ప్రతి నోడ్‌కు 2000 కోట్లు, రంగారెడ్డి జిల్లాలో హైదరాబాద్ ఫార్మా సిటి కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో

రూ.5000 కోట్లు కేటాయించాలని కేంద్రాన్ని కోరినా ఇప్పటిదకా సానుకూల స్పందనలేదు.

# చేనేత మరియు జౌళి శాఖ

చేనేత రంగంలో తెలంగాణ రాష్ట్రమునకు వినూత్నమైన స్థాయి కలదు. ఇక్కడ సాంప్రదాయక చేనేతలైన గద్వాల్, నారాయణపేట, పోచంపల్లి ఇక్కతు, సిద్ధిపేట గొల్లభామ, అర్మూర్ పీతాంబరి, మహాదేవపూర్ టస్సర్ కాటన్ పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్స్ ఫర్నిషింగ్స్, వరంగల్ డర్రీస్, కరీంనగర్ బెడ్ షీట్లు, ఆలంపూర్ టవల్స్, దేశములోనే కాకుండా అంతర్జాతీయంగా వన్నెగాంచినవి.

తెలంగాణ ప్రభుత్వము ఏర్పడిన తొలినాళ్ళలోనే మన గౌరవ ముఖ్యమంత్రి గారు, చేనేత జౌళీ శాఖ సీనియర్ అధికారులను, చేనేత మరియు జౌళీ శాఖ సంచాలకుల వారిని, చేనేత మరియు జౌళీ శాఖ అమాత్యులను పిలిచి శాఖపరమైన రివ్యూ చేసి వారికి చేనేత కార్మికులపైన చేనేత వృత్తి పైన గల అపారమైన అనుభవములతో ప్రభుత్వ స్కీములలో తీసుకు రావలిసిన మార్పులను పథకములు వీవర్ ఒరియెంటెంట్ గా ఉండాలని, మధ్యదలరీలను పూర్తిగా నివారించి, వీవర్స్ నేరుగా లబ్ధి పొందే పథకాలను రూపొందించడానికి మార్గ నిర్దేశన చేసి సూచనలిచ్చారు.

వారి సూచనల మేరకే సహకార రంగంలోని, సహకారరేతర రంగంలోని అందరూ చేనేత కారమికులు లబ్ధిదారులుగా ఉండేటట్లు పథకాలు రూపొందించడం జరిగినది. (ఇంతకు పూర్వము అన్ని ప్రభుత్వ పథకాలు కోవాపరేటివ్ సంఘాలలోని మెంబర్లకు మాత్రమే వర్తించేవి)

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రం చేనేత అభివృద్ధి / సంక్షేమం కోసం వినూత్న పథకాలను అమలు చేయుచున్నది. మన పథకాల అమలుపై పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఈ మధ్యలో ఒడిస్స, కర్ణాటక

మరియు మధ్యప్రదేశ్ నుండి అధికారుల బృందం మన రాష్ట్రంలో పర్యటించి మన పథకాలను ఆధ్యయనం చేసి ప్రశంసించారు.

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేనేత మరియు జౌళి రంగమునకు మునుపెన్నడూ ఏ ప్రభుత్వముగాని, ఏ సంవత్సరమునకు గాని కేటాయించని విధముగా 2016-17 నుండి ప్రతి సంవత్సరము Department regular Budgetతో పాటు ప్రత్యేక బడ్జెట్ రూ.1200.00 కోట్ల చొప్పున చేనేత మరియు జౌళి రంగ అభివృద్ధి కోసం బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ క్రింద కేటాయించడం జరుగుచున్నది.

అదే విధముగా ఈ ఆర్థిక సంవత్సరము 2022-23 నకు చేనేత మరియు జౌళి శాఖ సాధారణ ప్రణాళిక బడ్జెట్ క్రింద రూ. 90995.51 లక్షల బడ్జెట్ కోరడమైనది ప్రస్తుతము రూ. 511.37 లక్షల కేటాయింపు జరిగినది. దీనికి అదనంగా బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ క్రింద చేనేత మరియు జౌళి రంగ అభివృద్ధి కోసం రూ.120000.00 లక్షల బడ్జెట్ ను కేటాయింపు కోరనైనది.

చేనేత జౌళి శాఖ రెగ్యులర్ బడ్జెట్ తో కాలానుగుణంగా కొనసాగుచున్న పాత స్కీములను అమలు చేయడం జరుగుచున్నది.

తెలంగాణ ప్రభుత్వము చేనేత జౌళీ రంగమునకు బి.సి. వెల్ఫేర్ నుండి కేటాయించుచున్న స్పెషల్ బడ్జెట్ తో 2016-17 నుండి ప్రభుత్వ ప్రత్యేక ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములు అమలు చేయడం జరుగుచున్నది.

## I. చేనేత మరియు జౌళి శాఖ సాధారణ బడ్జెట్ 2022-23

చేనేత మరియు జౌళి శాఖ 2022-23 సంవత్సరమునకు కేటాయించిన సాధారణ ప్రణాళిక బడ్జేట్ లో సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను అమలు చేస్తాము. ముఖ్యముగా చేనేత రంగములో

- నూతనముగా రిజిస్టర్ చేయబడిన ప్రాథమిక చేనేత సహకార సంఘాలతో ప్రభుత్వ వాటాధనము.
- పావలా వడ్డీ పథకము
- మగ్గములు ఆధునీకరణ మరియు నూతన చేనేత మగ్గములు పథకము (modernization of Handlooms):
- జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన
- జాతీయ మరియు అంతర్జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనలలో పాల్గొనుటకు ప్రోత్సాహకాలు
- జాతీయ చేనేత మరియు జౌళి సాంకేతిక శిక్షణా సంస్థలలో (3) సంవత్సరముల డిప్లొమా చేయుచున్న తెలంగాణ విద్యార్థులకు ఉపకార వేతనముల చెల్లింపు
- అమ్మకపు ప్రోత్సహకాలు (Marketing Incentive)
- చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకంలో లబ్ధిదారుల జీవిత భీమా ప్రీమియంలో రాష్ట్ర వాటా చెల్లింపులు

మరియు మరమగ్గాల రంగములో

- సిరిసిల్ల టెక్స్ టైల్ పార్కు
- హ్యాండ్లూమ్ పార్క్ గద్వాల్
- మినీ టెక్స్ టైల్ పార్కు, వరంగల్
- T-TAP -2017-2022 అమలు
- కొత్త పార్కులకై సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలు, సదస్సులు, సమావేశాలు ఏర్పాటు కొరకు మరియు కన్సల్టెన్సీ చార్జెస్ క్రింద Schoolnet India Ltd., సంస్థ సేవల వినియోగము.
- ప్రస్తుతం కొనసాగుతున్న పార్క్ లలో మౌలిఖ సదుపాయాల ఏర్పాటు.
- రాష్ట్ర అపెరల్ టెక్స్ టైల్ పార్కుగా ముఖ్య నిర్వహణ అధికారి కార్పస్ ఫండ్

- మరమగ్గాల సేవ కేంద్రము(Powerloom Service Center):
- మరమగ్గాల వినియోగించు విద్యుత్ పై 50 % సబ్సిడీ
- మరమగ్గాల ఆధునీకరణ పధకం (In-situ up gradation of plain Powerlooms under powertex India.)
- రాష్ట్రములోని మరమగ్గాల సమగ్ర సర్వే, డిజిటలైజెషన్ & జియో –టాగింగ్
- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్
- హ్యాండ్లూమ్ రిజర్వేషన్ యాక్టు ఎన్ ఫోర్స్మెంటు పై అవగాహన శిక్షణ

**II. చేనేత మరియు జౌళి శాఖకు బి.సి వెల్ఫేర్ క్రింద కేటాయించిన స్పెషల్ బడ్జెట్ తో అనేక సంక్షేమ మరియు అభివృద్ధి పధకాల ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములుగా అమలు జరుగుచున్నవి. ముఖ్యముగా చేనేత రంగములో**

- చేనేత మిత్ర క్రింద ముడిసరుకు కొనుగోలు పై 40% సబ్సిడీ
- త్రిఫ్ట్ ఫండ్ పథకము (నేతన్నకు చేయూత) తిరిగి ప్రారంభించుట
- బై బ్యాక్ పథకం ద్వారా చేనేత వస్త్రముల కొనుగోలు
- చేనేత రంగంలో పరిశోధన మరియు అభివృద్ధి , బ్రాండ్ ప్రమోషన్ మరియు మార్కెటింగ్ (Research & Development, Brand Promotion & Marketing),
- శిక్షణ మరియు పరికరాల సదుపాయాల పథకము (Scheme for training and equipment).
- చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకములు:
- తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ కొరకు మూలధనము మరియు ప్రభుత్వ వాటాధనము సమకూర్చుట
- హ్యాండ్లూమ్ పార్కు గద్వాలలో మౌళిక సదుపాయములు ఏర్పాటు

**మరియు మరమగ్గాలు మరియు పార్క్స్ సెక్టార్ లో**

- సాధారణ మరమగ్గాల ఆధునికరణ పథకము

- ప్రస్తుత టెక్స్ టైల్ పార్క్ సిరిసిల్లలో CFC నిర్మాణం
- మరమగ్గాల పారిశ్రామికులను పారిశ్రామికవేత్తలుగ చేయు పథకము (Worker to entrepreneur Scheme).
- ఇన్ పుట్ సబ్సిడీ స్కీం: (10% Yarn Subsidy Scheme for Power loom weavers)
- బతుకమ్మ చీరల ఉత్పత్తి.
- సిరిసిల్ల లో అప్పారెల్ పార్క్ ఏర్పాటు
- మరమగ్గాల కార్మికులకు త్రిఫ్ట్ నిధి తిరిగి ప్రారంభించుట
- మెగా జౌళి పార్కు వరంగల్
- తెలంగాణ రాష్ట్ర పవర్ లూమ్ మరియు టెక్స్ టైల్ కార్పొరేషన్ కు మూలధనం మరియు ప్రభుత్వ వాటాధనము సమకూర్చడం.

ముఖ్యముగా చేనేత మరియు జౌళి శాఖకు బి.సి వెల్ఫేర్ క్రింద కేటాయించిన స్పెషల్ బడ్జెట్ తో గత మూడు సంవత్సరాలుగా కొన్ని ముఖ్యమైన పథకాలు విజయవంతంగా నిర్వహించుచున్నాము. దీని ద్వారా చేనేత మరియు మరమగ్గాల కార్మికులకు మేలు జరిగినది.

**ముఖ్యముగా**

1. **చేనేత మిత్ర:**

ఈ పథకములో గతంలో రాష్ట్ర ప్రభుత్వము కాటన్ నూలు పై 20% రాయితీ అమలుండెను . అదియు కేవలం సహకార రంగంలోనే అమలు జరుగుచుండెను. మరియు కేంద్ర ప్రభుత్వము కాటన్ /సిల్క్ /ఉన్ని / రంగు రసాయనలపై ప్రాథమిక చేనేత సహకార సంఘములకు మరియు వ్యక్తిగత చేనేత కార్మికులకు NHDC మరియు TSCO ద్వార 10% రాయితీ ని అందజేయుచుండెను. ఇట్టి రాయితీని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము కాటన్ /సిల్క్ /ఉన్ని / రంగు రసాయనాలపై రాయితీని 20% నుండి 40% వరకు పెంచటం జరిగినది, కేంద్ర ప్రభుత్వం 10%

రాయితీ అదనంగా లభించును. ఈ పథకము ఇప్పుడు సహకార మరియు సహకారేతర రంగంలోని అందరు చేనేత కార్మికులకు వర్తిస్తుంది. ఈ పథకము ద్వారా 35% నూలు, రంగు, రసాయనాల రాయితీ ద్వారా చేనేత కార్మికులు వేతనములో పెరుగుదల కలుగును మరియు 5% రాయితీ కొనుగోలు చేయు నేత కార్మికుడు/సంఘము/యూనిట్ కు చెందును. పై లబ్ధిదారుని ఖాతాలో నేరుగా చేరును (DBT).

ఇప్పటి వరకు ఈ పథకంలో (20,135) లబ్ధిదారుల ఖాతాలోకి రూ.1998.20 లక్షలు విడుదల చేయడం జరిగినది.

## 2.త్రిఫ్ట్ ఫండ్ పథకము (నేతన్నకు చేయూత)

ఇంతవరకు అమలు చేయుచున్న సహకార త్రిఫ్ట్ ఫండ్ పథకము లో చేనేత కార్మికులు తమ వేతనంలో 8% త్రిఫ్ట్ క్రింద జమచేసినట్లితే ప్రభుత్వం తరఫున 8% జమ చేయడం జరుగుచుండేది. మరియు ఈ పథకము కేవలం సహకార రంగములోని చేనేత కార్మికులకు మాత్రమే వర్తించేది. ప్రస్తుత ప్రభుత్వము చేనేత కార్మికుడు చెల్లించే 8% త్రిఫ్ట్ నకు తమ వంతుగా 16% జమ చేయటం జరుగుచున్నది. ఈ పథకమును తేది:24.06.2017 రోజు పోచంపల్లి లో ప్రారంభించుకోవడం జరిగినది. ఈ పథకంలో (3) సంవత్సముల లాకింగ్ పీరియడ్ కలదు కానీ కోవిడ్-19 పరిస్థితుల దృష్ట్యా పరిమిత ముగింపునకు కొద్ది నెలల ముందే చేనేత కార్మికులు లబ్ధిపొందుటకు బట్వాడా చేయడం జరిగినది. ఈ పథకంలో (20537) లబ్ధిదారులకు బట్వాడా రూ.96.43 కోట్లు జరిగినది. ఈ పథకం ద్వారా కోవిడ్-19 పాండమిక్ పరిస్థితులలో, చేనేత కార్మికులకు చాల సహాయకారిగా ఉన్నందున, ఈ పథకమును తిరిగి ప్రారంభించుటకు, చేనేత కార్మికుల నుండి బలమైన కోరిక వెలిబుచ్చడం జరిగినది. ఈ పథకమును 90.00 కోట్ల ప్రణాళికతో ఈ సంవత్సరము తిరిగి ప్రారంభించుకొనుట జరిగినది మరియు రూ.30.00 కోట్ల నిధులు విడుదల చేయడం

జరిగినది. ఇంతవరకు 26,292 లబ్దిదారుల RD-2 ఖాతాలలో రూ.16,11,41,540 మొత్తం జమ చేయడం జరిగినద.

## 3. చేనేత వస్త్రముల కొనుగోలు పథకం :

ప్రస్తుతం TSCO ప్రాధమిక చేనేత సహకార సంఘముల నుండి రూ.50.00 కోట్లు సాధారణ చేనేత వస్త్రములను కొనుగోలు చేయుచున్నది. కావున TSCO ద్వార అదనంగా నూతన డిజైన్ల మరియు మార్కెట్ లో అమ్మకం జరుగు చున్నవి.

.

## 4. చేనేత కార్మికుల ఋణ మాఫీ పథకము:

చేనేత కార్మికుల యొక్క సామాజిక మరియు ఆర్ధిక బాగు కోసం ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల రూపంలో అనేక చర్యలు చేపట్టుచున్నది. కాని,ఈ చర్యలు చేనేత కార్మికులను ఋణబాధ నుంచి కొంతవరకు మాత్రమే ఉపశమనము కలిగించుచున్నాయి. మార్కెట్ లో తీవ్రమైన పోటీ కారణముగా చేనేత కార్మికుల ఉత్పత్తులకి సహేతుకమైన ధర రావడం లేదు తద్వారా చేనేత కార్మికులు తక్కువ ఆదాయం మరియు వేతనాలతో ఇబ్బంది పడుతున్నారు. ఇందువలన వారు తీసుకున్న ఋణాలను సరియిన సమయంలో చెల్లించలేకపోయి ఋణగ్రస్తులుగా మారుతున్నారు.

చేనేత రంగ అభివృద్ధికి అవరోధమైన ప్రధాన సమస్యలలో ఒకటి వర్కింగ్ కాపిటల్ సౌకర్యము మెరుగుగా లేకపోవడము మరియు సరయిన మార్కెటింగ్ సదుపాయాలు లేకపోవడం. ఇందువల్ల తీసుకున్న వర్కింగ్ కాపిటల్ రుణాలు తెరిగి చెల్లించలేకపోవటం.

చేనేత కార్మికుల దురవస్థ (తీవ్రత) ను దృష్టిలో పెట్టుకుని వారిని ఋణబాధ నుండి ఉపశమనము కలిగించటానికి మరియు వారికి బ్యాంకులనుండి కొత్త ఋణాలు తీసుకునె వెసులుబాటు కలిగించటం కొరకు మరియు వారికి జీవనోపాధి

కలిగించి వడ్డీ వ్యాపారుల మరియు సూక్ష్మ ఋణ సంస్థలనుండి విముక్తి కలిగించడం కోసం ప్రభుత్వము వ్యక్తిగత ఋణమాఫీ పథకం రూపొందించటం జరిగినది.

చేనేత కార్మికులు జాతీయ బ్యాంకుల నుండి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నుండి చేనేత ఉత్పత్తులకై 01.01.2014 నుండి 31.03.2017 వరకు తీసుకున్న వర్కింగ్ కాపిటల్ వ్యక్తిగత రుణాలను రూపాయలు ఒక లక్ష వరకు (లక్ష పైబడి రుణాలు తెసుకున్న కూడా ఒక లక్ష వరకు మాఫీ లబిస్తుంది) మాఫీ చేయుటకు ప్రభుత్వమూ నిర్ణయించినది.

ఇప్పటివరకు ఈ పథకము ద్వార 10,148 చేనేత వృత్తిదారులు రూ.28.97 కోట్ల ఋణము నుండి విముక్తి అయ్యారు.

## 5. చేనేత రంగంలో పరిశోధన మరియు అభివృద్ధి , బ్రాండ్ ప్రమోషన్ మరియు మార్కెటింగ్:

ఈ ప్రోగ్రాం క్రింద చేనేత రంగలో నూతన డిజైన్లు మరియు వస్త్రోత్పత్తి గురుంచి పరిశోధనలు మరియు మార్కెట్ గురుంచి అధ్యయనము జరుగును. ఈ పథకము అమలుకై ఇంత వరకు రూ.284.92 లక్షలు విడుదలచేసి వ్యయం చేయడం జరిగినది.

రాష్ట్రములో ఒకప్పుడు ప్రఖ్యాతిగాంచి, కాలక్రమములో లుప్తమయిన (Languished) చేనేత కళాకృతులైన ఆర్మూర్ పట్టు చీరలు, పీతాంబర పట్టు చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, హిమ్రు చేనేతలు వెలికి తీసి, వాటికి ఆధునికతను జోడించి ఇప్పటి చేనేత కళాకారులకు శిక్షణను ఇప్పించి , అప్రాచీక కళాకృతలను మళ్ళీ ప్రాణం పోసి ప్రాచుర్యము కల్పించడం జరిగినది.

తదుపరి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన రామప్ప దేవాలయ కళాకృతల ప్రేరణ తో " రామప్ప చేనేత చీరాల సిరీస్ " అనే ఒక క్రొత్త చేనేత

కళాకృతిని TSCO R&D ద్వారా రూపొందించుటకు కృషి జరుగుచున్నది.ఇందులో భాగంగా సిద్దిపేట్, వరంగల్ ప్రాంతాలలోని కొంతమంది చేనేత కార్మికులకు శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది.

**6. సాధారణ మరమగ్గాల ఆధునికరణ పథకము (In-situ Upgradation of Plain Powerlooms) :**

రాష్టంలో గల 35,000 ల మరమగ్గాలను ఆధునికరించి షేటిల్ లెస్ మగ్గాలుగా మార్చి ఉత్పత్తి వేగమును పెంచుటకు చర్యలు తీసుకోనబడుచున్నవి. ఇంతవరకు ఈ పథకములో రూ.30.00 కోట్ల విడుదల జరిగినది.

**7. మరమగ్గాల పారిశ్రామికులను పారిశ్రామికవేత్తలుగ చేయు పథకము:**

మరమగ్గాల పారిశ్రామికులను మాస్టర్ వీవర్స్ యొక్క కబంద హస్తాల నుంచి కాపాడి వారిని కూడా మరమగ్గాల సొంత దారులుగా మార్చి వారిని సైతం పారిశ్రామికవేత్తలుగ చూడాలనే సంకల్పంతో ఈ బృహత్ పథకము ముందుకు వచ్చినది. ఇందులో 4,416 మరమగ్గాలను మొత్తం 1,104 లబ్దిదారులకు సమకూర్చడం జరిగినది. ఈ పథకము యొక్క ప్రాజెక్ట్ కాస్ట్ రూ.386.88 కోట్లు ప్రస్తుత అందులో రూ.18.00 కోట్లు విడుదల చేసి పనులు ప్రారంభించడం జరిగినది.

**8.అపార్ల్ పార్క్ , సిరిసిల్ల:** ప్రభుత్వము రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పెద్దూరు గ్రామములో 64.39 ఎకరాల స్థలములో రూ. 174.86 కోట్ల ప్రాజెక్ట్ ఔట్ లే తో అప్పారెల్ పార్కును నిర్మిమించుచున్నది.

ఇప్పటి వరకు ఇందులో మౌలిఖ సదుపాయలకొరకు రూ.20.00 కోట్లు TSIIC కి విడుదల చేయడం జరిగినది.

ఈ పార్కులో ఇప్పటివరకు గోకుల్ దాస్ ఇమెజెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రూ.23.58 కోట్ల వ్యయం తో యూనిట్ ని 600 మేషిన్ లతో ప్రారంభించారు.దీనితో 1200 మంది మహిళలకు ఉపాధి దొరుకుతుంది.

తదుపరి టెక్స్ పోర్ట్ నిట్ అప్పారెల్ గార్మెంట్స్ వారు రూ.64.00 కోట్ల వ్యయముతో వారి యూనిట్ ను 800 మేషిన్ లతో ప్రారంభించుటకు MOU కుదుర్చుకున్నారు.దీనితో ఇంకొక 1600 మంది మహిళలకు ఉపాధి దొరుకుతుంది.

## 9. నారాయణపేట సమీకృత చేనేత అభివృద్ధి కేంద్రము

జిల్లా కేంద్రమైన నారాయణపేట పట్టణ పొలిమేర్లలో కొరం పేట గ్రామము శివారులోని సర్వే నం.31 లో 2.3 ఎకరాల ప్రభుత్వభూమిలో నారాయణపేట చేనేత అభివృద్ధికై "సమీకృత చేనేత అభివృద్ధి కేంద్రాన్ని" నిర్మించుకొనుచున్నాము, దీనికై భూమి పూజ 10th జులై 2021 జరిగినది. ఈ సమీకృత అభివృద్ధి కేంద్రాన్ని రెండు దశలలో TSMSIDC ద్వారా నిర్మించడం జరుగును. దీనికై డిజైన్స్ ప్లాన్స్ ఎస్టిమేట్స్ పూర్తి చేయడం జరిగినది. రూ.8.50 కోట్ల వ్యయంతో మొదటి దశ నిర్మాణమునకై పరిపాలనా (Administrative Sanction) అనుమతి ఇవ్వడం కూడా జరిగినది. త్వరలో నిర్మాణము పూర్తి గావించబడును.

## 10. గద్వాల చేనేత పార్కు:

ఎక్స్ పర్ట్ కమిటీ యొక్క సిఫార్సుల మేరకు 50 ఎకరాల ప్రభుత్వ స్థలములో సర్వే నం.368/A పూడూరు గ్రామం, గద్వాల మండలంలో జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల చేనేత పార్కును ఏర్పాటు చేయడం జరిగినది. ముందుగా 10 ఎకరాల స్థలములో CFC మరియు పరిపాలనా భవనము (Administrative Building) నిర్మాణము కొరకు శంఖు స్థాపన చేయడం జరిగినది. దీనికి సంబంధించి రూ.52.11 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో DPRను ప్రభుత్వమునకు ఆమోదం నిమిత్తము సమర్పించడమైనది. తదుపరి రూ.11.00 కోట్లు బడ్జెట్ ప్రతిపాదనలను

2022-23 సంవత్సరమునకు గాను ప్రభుత్వమునకు సమర్పించడమైనది. బడ్జెట్ వచ్చిన వెంటనే నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది

## 11. బతుకమ్మ చీరల ఉత్పత్తి:

రాష్ట్రంలోని మరమగ్గాల మాక్స్/ఎస్ఎస్ఐ యూనిట్స్ నుండి బతుకమ్మ చీరల ఉత్పత్తి జరుగుచున్నది మరియు ఈ చీరలను బతుకమ్మ పండగ సందర్భముగా రాష్ట్రంలోని 18 సంవత్సరములు నిండిన BPL మహిళలకు కానుకగా ఇవ్వడం జరుగుచున్నది. ఈ పథకంలో ప్రతి ఏటా కోటి చీరలు ఉత్పత్తి రాష్టంలోని మరమగ్గాలపై జరిపి యూనిట్ హోల్డర్స్, మరమగ్గాల కార్మికులకు లబ్ది చేకూర్చుచున్నది. ఇంతవరకు ఈ పథకం అమలుకు రూ. 1190.98 కోట్లు విడుదల చేయడం జరిగినది. వీరికి నిరంతరం పని కల్పించడంతో పాటు, వీరి నెలసరి ఆదాయము రూ.8000/- రూ 12,000/- నుండి రూ. 16,000/- రూ. 20,000/- లకు పెరిగింది.

## 12. మరమగ్గాల కార్మికులకు త్రిఫ్ట్ నిధి:

ప్రభుత్వము రాష్టంలోని మరమగ్గాల కార్మికులను ఈ పథకంలో చేర్చుటకు ఒక విధాన పరమైన నిర్ణయం తీసుకోవటం జరిగినది. ఇందులో లబ్దిదారుడు తన వేతనం నుంచి 8%, ప్రభుత్వం వారు 8% వాటా ఈ నిధి క్రింద ఇవ్వటం జరుగుతుంది.

ఈ పథకంలో (3) సంవత్సముల లాకింగ్ పీరియడ్ కలదు కానీ కోవిడ్-19 పరిస్థితుల దృష్ట్యా పరిమిత ముగింపునకు కొద్ది నెలల ముందే మరమగ్గాల కార్మికులు లబ్ధిపొందుటకు బట్వాడా చేయడం జరిగినది. ఈ పథకంలో (4301) లబ్ధిదారులకు బట్వాడా రూ.12.07 కోట్లు జరిగినది. ఈ పథకం ద్వారా కోవిడ్-19 పాండమిక్ పరిస్థితులలో, మరమగ్గాల కార్మికులకు చాల సహాయకారిగా ఉన్నందున, ఈ పథకమును తిరిగి ప్రారంభించుటకు, మరమగ్గాల కార్మికుల నుండి బలమైన

కోరిక కలదు. ఈ పథకమును ఈ సంవత్సరము తిరిగి ప్రారంభించుట కొరకు రూ.18.00 కోట్లు కోరనైనది.

## 13.చేనేత భీమా పథకము:

కేంద్ర ప్రభుత్వము నేత కార్మికులకు ప్రత్యేకంగా గల " మహాత్మాగాంధీ బున్ కర్ భీమా యోజనను" తీసివేసి, దానిని ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజనలో కలిపారు మరియు వయోపరిమితి 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్యగా నిర్ణయించడం,అందులో లబ్ధి కేవలం 60,000 నుండి 2.00 లక్షల వరకే ఉండడం వలన, చేనేత కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేక , రాష్ట్ర ప్రభుత్వానికి అనేక వినతులు సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వము, మన ప్రియతమా ముఖ్యమంత్రి వర్యులు చేనేత కళాకారులపై గల వాత్సల్యములో వెంటనే అంగీకరించి , రైతు భీమా తరహాలోనే, ఒక్కొక్క చేనేత కార్మికునికి సాలుసరి రూ.5,426/- ల ప్రీమియం తో రూ.5.00 లక్షల కవరేజ్ ఉండునట్లు చేనేత భీమాను ఏర్పాటు చేయుటకు ఆదేశాలిచ్చారు. ఈ పథకము ద్వారా రాష్ట్రములో దాదాపు 55,000 మంది చేనేత కార్మిక కుటుంబాలు లబ్ధి పొందగలరు.

**000000**

# తెలంగాణ రాష్ట్ర హస్తకళా అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (TSHDC)

తెలంగాణ రాష్ట్ర హస్తకళా అభివృద్ధి సంస్థ హస్తకళల అభివృద్ధి, ప్రోత్సాహం, మార్కెటింగ్, కళాకారుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంది. రాష్ట్రంలో హస్తకళల అభివృద్ధి ప్రోత్సాహం, నిపుణులైన కళాకారుల సంక్షేమం కోసం కార్పొరేషన్ అనేక కార్యక్రమాలను చేపడుతుంది. రాష్ట్రంలో ఎక్కువ మంది కళాకారులు, బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు తదితర సామాజిక వర్గాలకు చెందిన వారు. కళాకారవర్గం ప్రయోజనాలు కాపాడడం ముఖ్యం. అంతే కాదు, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నది.

కళల అభివృద్ధి మార్కెట్ చేయూత అందించేందుకు కళాకారులకు శిక్షణా కార్యక్రమాలు డిజైన్, అభివృద్ధి వర్క్‌షాపులను కార్పొరేషన్ నిర్వహిస్తూ, కళాకారుల నైపుణ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతే కాదు వారి ఉత్పత్తులను నేరుగా వినియోదారులకు అమ్మేందుకు ఎగ్జిబిషన్లు, క్రాఫ్ట్ బజార్లు ఏర్పాటు చేస్తుంది. అలాగే 60 ఏళ్ళు పైబడిన పేద కళాకారులు తమ పనులు చేసుకోలేని వారికి వృద్ధాప్య పెన్షన్ అందచేస్తున్నది. కళాకారులు వారి ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం 2022-23 సంవత్సరంలో కరీంనగర్‌లో కొత్త షోరూమ్‌ను కార్పోరేషన్ ప్రారంభిస్తుంది. అలాగే సిరిసిల్ల, వరంగల్, బంజారాహిల్స్ విస్తరణ కేంద్రములో కొత్తగా షోరూమ్‌లు ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించింది.

కార్పోరేషన్ రెండు కామన్ ఫెసిలిటీస్ సర్వీస్ సెంటర్లను ప్రారంభించింది. సంగారెడ్డి జిల్లా బొంతపల్లిలో ఉడెన్ లాకర్‌వేర్ క్రాఫ్ట్ కోసం మరియు మరొకటి నిర్మల్ జిల్లాలో నిర్మల్ టాయిస్ క్రాఫ్ట్ కోసం 2021-22 సంవత్సరములో ప్రారంభించారు. అలాగే మరో రెండు నల్లగొండ జిల్లా, దేవరకొండలో బంజారా ఎంబ్రాయిడరీ క్రాఫ్ట్

మరియు కరీంనగర్ జిల్లాలో సిల్వర్ ఫిలిగ్రీ క్రాఫ్ట్ కోసం రెండు సి.ఎఫ్.సి.లను ప్రాంభించేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు.

భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం నుంచి అందే నిధుల కారణంగా కార్పోరేషన్ ఉద్దేశాలు పూర్తి స్థాయిలో కాకుండా పరిమితంగానే అమలవుతున్నాయి. తెలంగాణలోని సాంప్రదాయ కళలను వేగంగా అభివృద్ధిపరిచేందుకు, కళాకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, కళల సమగ్రాభివృద్ధికి సమయ పరిమితి విధించుకొని దానికి తగినట్టుగా కార్యక్రమాలను కార్పోరేషన్ రూపొందిస్తోంది. కళల అభివృద్ధి, కళాకారుల సంక్షేమం, అంతరించిపోతున్న కళలపై ప్రచారం వంటివి కీలక రంగాలుగా భావిస్తోంది.

తెలంగాణ రాష్ట్ర హస్తకళా అభివద్ధి సంస్థ అంతరించిపోతున్న మరియు తక్కువ తెలిసిన కళలను తిరిగి పునరుద్ధరించడం కోసం చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. అందులో బాగంగా

1) **భరూన్ ఎంబ్రాయిడరీ** - ఆదిలాబాద్ జిల్లా శాంతాపూర్ (గ్రామం బర్మల్ తాండ కండారి, కామారెడ్డి జిల్లా).

2) **చెక్కబొమ్మలు** - బొంతపల్లి సంగారెడ్డి జిల్లా.

3) **బాబిన్, టాటిన్‌లెస్ మరియు హ్యాండ్ ఎంబ్రాయిడరీ** - ఘన్‌పూర్, జనగామ జిల్లా

4) **గోండ్ పేయింటింగ్స్** - ఆదిలాబాద్, ఆదిలాబాద్ జిల్లా

5) **బ్యాంబూ ఆర్టిస్ట్ వర్క్** - దేవరకొండ, నల్లగొండ జిల్లా, అవుసలాపూర్ తాండ నిజామాబాద్ జిల్లా, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా.

6) **ట్రైబల్ జ్యూవెలరీ** - భద్రాచలం, భద్రాచలం జిల్లా.

7) **పోటరీ మరియు టెర్రకోట** - ఖమ్మం జిల్లా, ఆదిలాబాద్ జిల్లా, నిజామాబాద్ జిల్లా.

# తెలంగాణ రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు

# (KVIB)

గ్రామీణ కళాకారులు/ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో భారత ప్రభుత్వపు, MSME విభాగపు ప్రాయోజిత పథకం PMEGP (ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్) ను నోడల్ ఏజెన్సీ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (KVIC) ద్వారా తెలంగాణ రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు అమలు చేస్తోంది.

(రూ. లక్షలలో)

| పథకం పేరు | **2019-20లో సాధించిన భౌతిక లక్ష్యాలు** | | | | **2019-20లో సాధించిన భౌతిక లక్ష్యాలు** | | | | 2021-22లో ప్రతిపాదించిన భౌతిక లక్ష్యాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | లక్ష్యాలు | | సాధించినవి | | లక్ష్యాలు | | సాధించినవి | | |
| | భౌతికం (సంఖ్య) | ఆర్థికం (రూ.) | భౌతికం (సంఖ్య) | ఆర్థికం (రూ.) | భౌతికం (సంఖ్య) | ఆర్థికం (రూ.) | భౌతికం (సంఖ్య) | ఆర్థికం (రూ.) | |
| PMEGP | **1424** | **4141.47** | **752** | **2855.49** | **1029** | **3087.96** | **469** | **1647.77** | **KVIC కి ఇంకా లక్ష్యాలు తెలియజేయలేదు** |

# చక్కెర శాఖ – తెలంగాణా ప్రభుత్వం

## (Sugar & Cane)

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సాధక బాధకాలను తెలుసుకుని, చెరకు సాగు లో కూలీల లభ్యత లేకపోవడం వలన చెరకు విస్తీర్ణము తగ్గిందని గ్రహించి, చెరకు రైతుల కష్టాలను తీర్చే దృఢ సంకల్పంతో వారి శ్రేయస్సు కోరి చక్కెర శాఖ ద్వారా ప్రత్యేక వ్యవసాయ యంత్రీకరణలో బాగంగా రూ.12.00 కోట్లు విడుదల చేసి చెరకు నరికే ప్రత్యేక యంత్రాలు మరియు చెరకు సాగు యంత్రాలు చెరకు రైతులకు అందించి చెరకు రైతులను బలోపేతం చేసింది. అలాగే బోధన్, మెదక్, మెట్ పల్లి లలో గల మూడు ప్రభుత్వ రంగ NDSL భాగస్వామ్యపు మిల్లులను 2015-16 సీజన్ లో NDSL మూసి వేయగా, ఈ మూడు కర్మాగారాల లో వున్న పంచదార ను మార్కెట్ ధర కన్నా అధిక ధర తో సివిల్ సప్లయి ద్వారా అమ్మి వచ్చిన సుమారు(28) కోట్ల రూపాయల ను చెరకు బకాయిలు మరియు రవాణా ఛార్జీల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం రైతుల అకౌంట్స్ లోకి డైరెక్ట్ గా క్రెడిట్ చేయించింది మరియు మిగిలి వున్న చెరకు బకాయీల తో పాటు రూ.2.94 కోట్ల రవాణా చార్జీలు మొత్తం కలిపి రూ.41.70 కోట్ల నిధులను విడుదల చేసి చెరకు రైతులను నష్ట పోకుండా కాపాడాము.

ప్రధానంగా మన రాష్ట్ర అవసరాల కోసమే కాకుండా కేంద్ర ప్రభుత్వం (Ethanol Blending Program) EBP ప్రోగ్రామ్ కొరకు పెట్టిన లక్ష్యాలు అధిగమించుటకు ఇథనాల్ ఉత్పత్తి పెంచే దిశగా, చెరకు విస్తీర్ణము పెంచేందుకు మరియు రాష్ట్రంలో కూలీల లభ్యం తగ్గటంతో రోజురోజుకు చెరకు విస్తీర్ణము తగ్గకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక చర్యల తో బిందు సేద్యము మరియు వ్యవసాయ యంత్రీకరణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడము జరిగింది.

ఇక రాష్ట్రంలో ఉన్న మొత్తం పదకొండు చక్కెర కర్మాగారాల రోజు వారి సామర్థ్యం 35 వేల టన్నులు కాగా, విద్యుత్ కొ-జెన్ సామర్థ్యము సుమారు 136 మెగావాట్లు, డిస్టిల్లరీ ల సామర్థ్యం 320 కిలోలీటర్లు. అలానే 130 రోజుల ప్రతి చెరకు క్రషింగ్ కొరకు కనీసము గా (50) లక్షల టన్నుల చెరకు అవసరము కాగా, చెరకు సాగు కొరకు 43 వేల హెక్టార్ల చెరకు పంట విస్తీర్ణము అవసరం. అయితే మన రాష్ట్రం ఏర్పడి నాక సరాసరి గా 30 వేల మంది రైతులు 35 వేల హెక్టార్ల విస్తీర్ణములో చెరకు సాగు చేస్తున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న 7 ప్రైవేట్ చెరకు మిల్లుల సామర్థ్యము సుమారు 32 లక్షల టన్నులు కాగా, గత 2020-21 సీజన్లో 11.91 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ చేసి 1.23 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేసి, చెరకు రైతుల కు రూ.386.16 కోట్లు చెల్లింపులు చేశాయి. అలాగే డిస్టిల్లరీ ల ద్వారా 30621.24 కిలోలీటర్ల ఇథనాల్ తయారు చేసి 6837.00 కిలోలీటర్లను (ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్) EBP కొరకు సరఫరా చెసి మిగిలిన 21145.13 కిలోలీటర్ల ఆల్కహాల్ ను లిక్కర్స్ మరియు ఇతర అనవసరాల కొరకు సరఫరా చేశారు. అలాగే విద్యుత్ కొ-జెన్ యూనిట్స్ లలో 108.57 మిలియన్ యూనిట్స్ విద్యుత్ తయారు చేసి 62.79 మిగులు విద్యుత్తును పవర్ గ్రిడ్ కు సరఫరా చేశారు.

ప్రస్తుత చెరకు క్రషింగ్ సీజన్ కొరకు 28.80 వేల హెక్టార్ల లో 22 వేల మంది రైతులు చెరకు సాగు చేయగా, చెరకు మిల్లులు ఇప్పటివరకు 18.97 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ తో 2.023 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయింది. రైతులకు చెల్లింపులు 65% చేశారు. ఇంకనూ మిగిలి ఉన్న 1.50 లక్షల చెరకు ఈ నెల చివరికి పూర్తిగా క్రషింగ్ చేసి చెరకు చెల్లింపులు గడువు లోగా చెల్లింపుకు ఏర్పాటు చేయటం జరుగతుంది. వచ్చే ఏడాది క్రషింగ్ కొరకు ఇప్పటి వరకూ 23 వేల హెక్టార్ల లో చెరకు సాగు చేశారు.

తెలంగాణా రాష్ట్ర ఆవిష్కరణ తర్వాత రాష్ట్రంలో పదకొండు (11) చక్కెర కర్మాగారాలు ఉండగా, వాటిల్లో నిజామాబాద్ లోని సహకార చక్కెర కర్మాగారము తగినంత చెరకు సాగు లేనందున 2008 లో మూసి వేయటం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వ సూచననుసారంగా, సహకార చక్కెర మిల్లు వాచ్ & వార్డ్ చూసే కార్మికులకు సంబంధించి చక్కెర శాఖ VRS ప్రతిపాదన ను ప్రభుత్వానికి పంపగా, అట్టి ప్రతిపాదనలు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలన లో ఉన్నది.

అలాగే బోధన్, మెదక్ మరియు మెట్ పల్లి లలో వున్న మూడు ఉమ్మడి యాజమాన్య NDSL చక్కెర మిల్లులు మరియు బోధన్ లో వున్న విద్యుత్ కో-జెన్ మరియు డిస్టిల్లరీ యూనిట్‌లను తగినంత చెరకు , నీటి లభ్యం లేనందున 2015 డిసెంబర్ 23 న NDSL యాజమాన్యము వారు మూసి వేశారు. అటు పిమ్మట NDSL యాజమాన్యము వారు, అన్నీ యూనిట్స్ నికర విలువ పూర్తిగా క్షీణించిందని చూపుతూ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) హైదరాబాద్ బెంచ్ లో కేసు నమోదు చేయగా, NCLT హైద్రాబాద్ వారు 2019 జూన్ మాసం 3 వ తేదీన లిక్విడేషన్ ఉత్తర్వులు ఇచ్చారు.

అట్టి ఉత్తర్వులు పై ప్రభుత్వం తక్షణమే స్పందించి, రైతుల శ్రేయస్కరార్ధం మూడు మిల్లులను ఒక స్ట్రాటజిక్ పార్టనర్ ద్వారా నడిపే విధంగా ఢిల్లీలో గల NCLAT వద్ద అప్పీల్ చేయగా, NCLAT ఢిల్లీ వారు, 29 అక్టోబరు 2021 నాడు NCLT వారి ఉత్తర్వును రద్దు చేస్తూ NDSL బోర్డు ఆదేశాలు అనుసరించి యూనిట్స్ ను నడపటానికి అనుమతి ఇవ్వడమైనది.

అటు పిమ్మట NDSL మేనేజ్‌మెంట్ వారు NCLAT వారి ఉత్తర్వు లను రద్దు చేసి NCLT వారి ఉత్తర్వు లను అమలు పరచాలని సుప్రీంకోర్టు లో సివిల్ అప్పీల్ వేశారు. ప్రస్తుతం ఇట్టి అప్పీల్ సుప్రీంకోర్టు లో పెండింగ్ లో వున్నది. తదుపరి అప్పులు ఇచ్చిన బ్యాంకింగ్ సంస్థలు వారి అప్పుల వసూల్ కోసం DRT (Debt

Recovery Tribunal) కు అర్జీ పెట్టుకున్నారు. ఆ రోజు వరకూ బ్యాంకింగ్ సంస్థల నికర అప్పులు వడ్డీ తో కలిపి రూ.277.83 కోట్లు గా పేర్కొన్నారు.

ఇందుకోసం NDSL యాజమాన్యము వారు నిరూపయోగం మరియు ఖాళీ గా వున్న భూముల ను అమ్మి బ్యాంకింగ్ సంస్థల అప్పులను OTS (one time settlement) ద్వారా తీర్చుటకు ప్రభుత్వం యొక్క అనుమతిని NDSL వారి లేఖ తేదీ 15-02-2022 ద్వారా కోరి ఉన్నారు. ఒక వేళ ప్రభుత్వం వారు అనుమతించిన చో అట్టి భూములను అమ్ముట వలన రూ.150.00 కోట్లు రగలదని అంచనా వేశారు, ఈ మొత్తం బ్యాంకింగ్ అప్పుల తీర్చుటకు సరిపోవునని అంచనా వేశారు. అట్టి ఫైల్ ఇప్పటికే ప్రభుత్వ అనుమతి కొరకు ప్రభుత్వం లో ఫైల్ సర్క్యులేషన్ లో వున్నది.

# తెలంగాణ రాష్ట్ర వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ లిమిటెడ్

(TSTPC)

రాష్ట్రం నుంచి ఎగుమతులను పెంచేందుకు వాణిజ్య, పరిశ్రమల రంగాన్ని ప్రోత్సహించడం తెలంగాణ రాష్ట్ర వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ లిమిటెడ్ ప్రధాన విధి:

a) జాతీయ, అంతర్జాతీయ ట్రేడ్ ఎగ్జిబిషన్లు, సెమినార్లు నిర్వహించడం, వాటిలో పాల్గొనడం, వ్యాపార ప్రతినిధి బృందాలను ఆహ్వానించడం, వాణిజ్య, పరిశ్రమల రంగానికి ఎగుమతులకు సంబంధించి మార్గదర్శనం చేయడం, ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన సమాచారాన్ని అందజేయడం.

b) కంటెయినర్ ఫ్రైట్ స్టేషన్లు, ఇన్‌లాండ్ కంటెయినర్ డిపోలు, కోల్డ్ స్టోరేజీ ప్లాంట్లు, గోదాములు, ఫ్రీ ట్రేడ్ వేర్ హౌసింగ్ జోన్లు, లాజిస్టిక్ హబ్బులు, ట్రక్ పార్కింగ్ టెర్మినల్స్, ఎగ్జిబిషన్లు, కన్వెన్షన్ సెంటర్లు వంటి లాజిస్టిక్, వ్యాపార ప్రోత్సాహక మౌలిక వసతుల ఏర్పాటు.

c) గోల్కొండ బ్రాండ్ పేరుతో నోటు పుస్తకాలు తయారు చేసి ప్రభుత్వరంగం, బహిరంగ మార్కెట్‌లో అమ్మడం.

కార్యకలాపాలు:

I. **గోల్కొండ బ్రాండ్ నోటు పుస్తకాలు, జిరాక్స్ పేపర్ తయారీ, అమ్మకం:**

నోటు పుస్తకాల తయారీ అమ్మకాన్ని కార్పొరేషన్ 1979-80ల్లోనే చేపట్టింది. విద్యార్థులకు తొలుత ప్రభుత్వం సరఫరా చేసిన సబ్సిడీ పేపర్‌తోనే తయారీ, సరఫరాను చేపట్టింది. ఆ తరువాత గోల్కొండ బ్రాండు (గతంలో లేపాక్షి) పేరుతో పుస్తకాలు తయారీ చేపట్టి బహిరంగ మార్కెట్‌లోని తయారీదారుల నుంచి పేపర్, ఇతర సామగ్రి కొనుగోలు చేస్తూ ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ విభాగాల కోసం కూడా

నోటు పుస్తకాల తయారీ, అమ్మకం చేపట్టింది. బహిరంగ మార్కెట్‌కు, ప్రభుత్వ విభాగాలకు జిరాక్స్ పేపర్ పంపిణీ వ్యాపారాన్ని కూడా కార్పొరేషన్ ప్రారంభించింది.

కార్పొరేషన్‌కు చెందిన కాగిత ఉత్పత్తుల విభాగానికి (పీపీడీ) హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని మామిడిపల్లిలో 2.85 ఎకరాల స్థలంలో సొంత గోదాములు, పరిపాలన భవనం ఉంది.

## వాణిజ్య ప్రోత్సాహం:

ప్రోత్సాహక కార్యకలాపాల్లో భాగంగా కార్పొరేషన్ ప్రతీ నెలా "టీఎస్ ట్రేడ్ జర్నల్" పేరుతో ట్రేడ్ జర్నల్ ప్రచురిస్తోంది. అంతే కాదు టీఎస్ ఎక్స్ పోర్టర్స్ డైరెక్టరీ రూపొందించడంతో పాటు తెలంగాణ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు సెమినార్లు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా ప్రధాన కార్యాలయాల్లో ఎగుమతి అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించింది.

# తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ

# (TSFC)

రాష్ట్ర ఆర్థిక సంస్థల చట్టం-1951 ద్వారా 1956లో ఏర్పాటు చేయబడిన రాష్ట్ర ఆర్థిక సంస్థ గత 66 సంవత్సరాలుగా రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రంలో ప్రముఖ పాత్ర వహిస్తూ, ఇప్పటి వరకు 31,127 పరశ్రమలకు 9,894 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసి తద్వారా ప్రత్యక్షంగాను మరియు పరోక్షంగాను 7.96 లక్షల మందికి ఉపాధి కల్పించుటలో సహాయ పడింది. జి.ఓ. సంఖ్య 59, తేది. 31.08.2015న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ పేరుతో రాష్ట్ర ఆర్థిక సంస్థను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ఆర్థిక అవసరాలను తీర్చుటకై తెలంగాణ రాష్ట్రంలో 12 శాఖల ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం విభిన్న పథకాలను అమలుపరుస్తూ వారి కలలకు రూపం ఇవ్వడం ద్వారా నిరుద్యోగతను రూపుమాపి సంపద సృష్టించడంలో తనవంతు పాత్ర పోషిస్తుంది.

మధ్య మరియు దీర్ఘకాలిక ఋణాలను అందిస్తూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర వహిస్తూ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరుచుటలో ముఖ్య భూమిక వహిస్తున్న రాష్ట్ర ఆర్థిక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత సాధించిన కీలక సూచికల పనితీరు క్రింది విధంగా సూచించబడినది.

(రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | ఆర్థిక సం\|\| | మంజూరు | | చెల్లింపు | | వసుళ్ళు | | | ప్రత్యక్ష ఉపాధి కల్పన | నికర లాభం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | అసలు | వడ్డీ | మొత్తం | | |
| 1 | 2014-15 | 468 | 272 | 429 | 341 | 414 | 224 | 638 | 6615 | 33.6 |
| 2 | 2015-16 | 511 | 740 | 444 | 386 | 439 | 206 | 645 | 7062 | 23.9 |
| 3 | 2016-17 | 437 | 488 | 418 | 419 | 381 | 202 | 583 | 6194 | 28.4 |
| 4 | 2017-18 | 405 | 721 | 329 | 450 | 453 | 199 | 652 | 5586 | 38.5 |
| 5 | 2018-19 | 270 | 387 | 271 | 336 | 332 | 204 | 536 | 4882 | 53 |
| 6 | 2019-20 | 25 | 52 | 38 | 80 | 331 | 182 | 513 | 593 | 73.5 |
| 7 | 2020-21 | 64 | 75 | 49 | 71 | 298 | 153 | 451 | 2375 | 15.5 |
| 8 | 2021-22 (Upto 05.03.22) | 123 | 186 | 108 | 126 | 250 | 110 | 360 | 1956 | 58 |
| | Total | **2303** | **2921** | **2086** | **2209** | **2898** | **1480** | **4378** | **35263** | **325** |

ఔషధ, రసాయన, వ్యవసాయ ఆధారిత, ఆహార శుద్ధి, వైమానిక రంగ సంబంధిత ఇంజనీరింగ్ విడిభాగాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, పర్యాటకరంగ, ఖనిజ సంబంధిత తదితర రంగ పరిశ్రమల ఎదుగుదలలో ఉత్ప్రేరకంగా నిలుస్తున్న రాష్ట్ర ఆర్థిక సంస్థ రానున్న రోజుల్లో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికై మరింత ముఖ్యమైన పాత్ర పోషించనున్నది.

# తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (TSLIPC)

**లక్ష్యాలు:**

- తెలంగాణ రాష్ట్రంలో తోలు పరిశ్రమను ప్రోత్సహించడం.
- SC ఎస్సీ లెదర్ ఆర్టిసన్స్ మరియు నిరుద్యోగ యువతకు స్కిల్ అప్ గ్రేడేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ అందించడం.
- వివిధ గవర్నమెంట్ డిపార్ట్మెంట్స్ తోళ్ళ/ ప్రత్యమ్నాయ వస్తువులు డిమాండ్‌ను తీర్చడానికి మార్కెటింగ్ చర్యలు.

**తెలంగాణ రాష్ట్రంలో తోలు పరిశ్రమ కార్యకలాపాల ప్రచారం:**

పిపిపి మోడల్ కింద 6 మిని లెదర్ పార్కుల అభివృద్ధి కోసం తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిఎస్ఎల్ఐపిసి) చెన్నైలోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిఎల్ఆర్ఐ) తో ఒప్పందం కుదుర్చుకుంది:

| క్ర.సం. | మిని లెదర్ పార్క్ | జిల్లా | భూమి ఎకరాలలో |
|---|---|---|---|
| 1 | పోలేపల్లి | మహాబుబ్‌నగర్ | 25.00 |
| 2 | దండెంపల్లి | నల్గొండ | 25.06 |
| 3 | మందమరి | మాంచెరియల్ | 24.00 |
| 4 | జింకుంట | నాగార్కుర్నూల్ | 25.00 |
| 5 | రుక్మాపూర్ | కరీంనగర్ | 40.01 |
| 6 | మల్లెమడుగు | ఖమ్మం | 25.13 |

- సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిఎల్ఆర్ఐ), చెన్నై బహుళ జాతీయ కంపెనీలు (ఎంఎన్‌సి) మరియు మెగా లెదర్ యూనిట్లు (ఎంఎల్‌యు) లతో

భాగస్వామ్యం చేయడానికి సహాయం అందిస్తుంది, ఇది స్థానిక సంస్థలకు పిపిపి కింద భాగం కావడానికి అవకాశం కల్పిస్తుంది.

- లెదర్ పార్క్ లో బహుళ జాతీయ కంపెనీలు (ఎంఎన్‌సి) ల స్థాపన తర్వాత ఎంఎన్‌సి యూనిట్‌కు సహాయం చేయడానికి అనుబంధ యూనిట్లతో కూడిన లెదర్ క్లస్టర్ అభివృద్ధి చేయబడుతుంది. స్థానిక శిక్షణ పొందిన ఎస్సీ అభ్యర్థులను ప్రోత్సహించడం ద్వారా ఈ అనుబంధ యూనిట్లు అభివృద్ధి చేయబడతాయి.

## ii) నిజామాబాద్‌లోని ఆర్మూర్ లెదర్ క్లస్టర్:

- MSME క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద, MSE - CDP పథకం కింద పారిశ్రామిక అవస్థాపన అభివృద్ధి కేంద్రం కోసం TSLIPC ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2.61 కోట్ల మొత్తాన్ని స్టేట్ మ్యాచింగ్ షేర్‌గా విడుదల చేసింది మరియు భారత ప్రభుత్వం 1వ విడతగా మ్యాచింగ్ షేర్ రూ.2.00 కోట్లు విడుదల చేసింది. ప్రజెక్ట్ ప్రభావం ఈ విధంగా ఉంటుంది:
    - మినీ లెదర్ పార్కులో మొత్తం ప్లాట్ల సంఖ్య 150 ఉంటుంది.
    - పార్కులో మొత్తం పెట్టుబడి రూ. 53.00 కోట్లు.
    - ఈ ప్రాజెక్టు ద్వారా 1000 మందికి ప్రత్యక్ష ఉపాధి మరియు 500 మందికి పరోక్ష ఉపాధి లభిస్తుంది.
- ఆర్మూర్ మినీ లెదర్ పార్క్ అభివృద్ధి పనులను ప్రరంభించడానికి TSLIPC TSIICతో MOU సంతకం చేసింది.

## iii) మార్కెటింగ్ కార్యకలాపాలు:

TSLIPC మార్కెటింగ్ కార్యకలాపాలలో సాంఘిక సంక్షేమం/గిరిజన, సంక్షేమ విభాగాలు, బిసి సంక్షేమం, తెలంగాణ మైనారిటీలు, పోలీసు శాఖ, నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఐసి), వంటి ప్రభుత్వ విభాగాలకు తోలు ఉత్పత్తుల అవసరాలను నెరవేర్చుతుంది.

| క్ర.సం. | సంవత్సరం | టిఎస్ఎల్పిసి అమ్మకాలు |
|---|---|---|
| 1 | 2015-16 | **3,06,63,439.00** |
| 2 | 2016-17 | **3,86,66,422.00** |
| 3 | 2017-18 | **8,60,85,655.00** |
| 4 | 2018-19 | **16,44,49,848.00** |
| 5 | 2019-20 | **13,00,00,000.00** |
| 6 | 2020-21 | **34,00,000.00** |

## iv) ట్రైనింగ్ వివరాలు:

తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (TSLIPC) SC/ST లబ్ధిదారులకు స్వయం/వేతన ఉపాధికి దారితీసే నైపుణ్యాన్ని పెంచడానికి AP ప్రొడక్టివ్ కౌన్సిల్ సమన్వయంతో తెలంగాణ రాష్ట్రంలో లెదర్ బేస్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు శిక్షణ ప్రోగ్రామర్‌లను అందించడానికి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల (SDP) అమలు కోసం ప్రతిపాదించింది, కోర్స్ వివరాలు ఇలా ఉన్నాయి.

- లెదర్ గూడ్స్, టేబుల్ వర్క్ ఆపరేటర్, లెదర్ మరియు రెక్సిన్ గూడ్స్ మేకర్ మరియు లెదర్ గూడ్స్ సేల్స్‌మెన్‌లో 18 బ్యాచ్‌లకు, ప్రతి బ్యాచ్‌లో రోజుకు 4 గంటల ప్రాక్టికల్స్ మరియు 4 గంటల థియరీతో 20 మంది సభ్యులు ఉంటారు.

| క్ర.సం. | శిక్షణ స్థలం | అభ్యర్థుల సంఖ్య |
|---|---|---|
| 1 | నిజామాబాదు – ఆర్మూర్ | 40 |
| 2 | నల్గొండ – దండెంపల్లి | 20 |
| 3 | సిద్దిపేట – దుద్దెడ | 40 |

| | | |
|---|---|---|
| 4 | కరీంనగర్ -జమ్మికుంట | 40 |
| 5 | నాగర్కర్నూల్ – బల్మోర్ | 20 |
| 6 | కరీంనగర్ -రుక్మాపూర్ | 40 |
| 7 | జనగాం - Stn. ఘనపూర్ | 40 |
| 8 | మాంచెరిల్ – మందమర్రి | 20 |
| 9 | ఖమ్మం – ఖమ్మం | 20 |
| 10 | ఖమ్మం – మల్లెమడుగు | 20 |
| **మొత్తం** | | **300** |

పై కార్యక్రమాలకు ప్రతి సంవత్సరం సుమారు 3000 మంది హాజరు అయ్యారు.

# గనులు మరియు భూగర్భ శాఖ

# (Mines & Geology)

నా తెలంగాణ కోటి రతనాల వీణ అని మహాకవి దాశరథి అన్నారు. ఆ మహానుభావుడు అన్నట్టుగానే ముప్పై మూడు జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో అపారమైన ఖనిజ సంపద ఉంది. ఈ ప్రకృతి సంపదను సరైన విధంగా ఉపయోగించుకుంటే స్వర్ణకాంతులలో శోభాయమానంగా వెలుగొందే తెలంగాణ సాక్షాత్కారమవుతుంది.

## భారీ తరహా ఖనిజాలు

1. తెలంగాణ రాష్ట్రంలో లభ్యమౌతున్న భారీ తరహా ఖనిజాలు - బొగ్గు, ముడి ఇనుము, సున్నపు రాయి, మాంగనీస్ ఓర్ మొదలైనవి.

## చిన్న తరహా ఖనిజాలు

2. తెలంగాణ రాష్ట్రంలో లభ్యమౌతున్న చిన్న తరహా ఖనిజాలు - డోలమైట్, క్వార్ట్జ్, ఫెల్డ్ స్పార్, లాటరైట్, బెరైటీస్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్, నాపరాళ్ళు, ఫుల్లర్స్ ఎర్త్, రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్, బాల్లాస్ట్, సాధారణ మట్టి మరియు సాధారణ ఇసుక మొదలైనవి.

## గనుల శాఖ విధులు

3. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితో పాటు రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరులను సమకూర్చడానికై గనులు, భూగర్భశాఖ రెండు రకాల బాధ్యతలను నిర్వర్తిస్తోంది.

   అవి గనుల అభివృద్ధి విధులు: మినరల్ కన్సెషన్ దరఖాస్తులు స్వీకరించడం ,ప్రాసెస్ చేయడం, లీజు దరఖాస్తు ప్రాంతాల సర్వే మరియు డిమార్కేషన్ ,

హద్దుల ఏర్పాటు, ఖనిజ లభ్యత ప్రాంతాల పరిశోధన,అన్వేషణ, అట్టి గణాంక-సమాచారాన్ని వెల్లడించడం మొదలైనవి.

నియంత్రణపరమైన విధులు: నిరంతరం గనులు/క్వారీ లీజుల పర్యవేక్షణ, అక్రమ ఖనిజ త్రవ్వకాలు, అక్రమ రవాణాను అరికట్టడం మొదలైనవి.

## ప్రస్తుతం ఉన్న మైనింగ్/క్వారీ లీజులు:

4. రాష్ట్రంలో పెద్ద తరహా ఖనిజాలకు సంబంధించి 129 మైనింగ్ లీజులు, చిన్న తరహా ఖనిజాలకు సంబంధించి 2529 క్వారీ లీజులు నిర్వహణలో ఉన్నాయి.

## ప్రభుత్వం చేపట్టిన విధానపరమైన చర్యలు:

5. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులు, సంక్షోభం దృష్ట్యా కునారిల్లుతున్న గ్రానైట్, సున్నపురాయి పరిశ్రమను గట్టెకించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సీనరేజ్ ఛార్జీలో రాయితీని ప్రకటించింది.
6. కేంద్ర ప్రభుత్వ, గనుల మంత్రిత్వశాఖ 31 ఖనిజాలను చిన్న తరహా ఖనిజాలుగా మారుస్తూ ప్రకటించిన దరిమిలా, రాష్ట్ర ప్రభుత్వం 31 ఖనిజాలు సహా ఇప్పటికే ఉన్న చిన్న తరహా ఖనిజాలకు కూడా వర్తించే విధంగా తెలంగాణ రాష్ట్ర చిన్న తరహా ఖనిజాల ప్రోత్సాహక నియమావళి-2015ను రూపొందించింది.
7. పెరుగుతున్న పట్టణీకరణ, పారిశ్రామికీకరణను దృష్టిలో వుంచుకుని జనావాసాలకు దూరంగా మైనింగ్ జోన్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వం మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలో జానావాసాల మధ్యనున్న క్వారీలను నిషేధిస్తూ అట్టి క్వారీలను బండి రావిర్యాల గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా యందు ఏర్పాటు చేసిన మైనింగ్ జోన్‌కు తరలించడం జరిగింది.

8. 10 వేల చదరపు అడుగులకు మించిన భవన నిర్మాణాలపై చదరపు అడుగుకు రూ.8/- చొప్పున పర్యావరణ ప్రభావ రుసుమును వసూలు చేస్తోంది.

## నూతన ఇసుక విధానం

9. మధ్య దళారుల ప్రమేయం లేకుండా ఆన్‌లైన్ విధానం ద్వారా ఇసుకను సరఫరా చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం నూతన ఇసుక విధానం-2014ను రూపొందించి ఈ బాధ్యతలను తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (TSMDC)కు అప్పగించింది.

## ఖజానాకు ఖనిజాదాయం

10. గనులు మరియు భూగర్భశాఖ మరియు టి.ఎస్.ఎం.డి.సి ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి సమకూరిన ఆదాయం వివరాలు ఇలా వున్నాయి.

| సంవత్సరము | ఖనిజాదాయ సాధన (రూ.కోట్లలో) | పెరుగుదల శాతం |
|---|---|---|
| 2014-15 | 1968.27 | 9 |
| 2015-16 | 2369.72 | 20 |
| 2016-17 | 3169.70 | 34 |
| 2017-18 | 3704.38 | 17 |
| 2018-19 | 4848.85 | 31 |
| 2019-20 | 3609.77 | -26 |
| 2020-21 | 3612.62 | 0.1 |
| 2021-22 (Upto Feb 2022) | 2122.83 | - |

## గనుల శాఖ వినూత్న చర్యలు

11. మైనింగ్/క్వారీ లీజుదారులకు గనుల శాఖ సేవలను సులభతరం చేసేందుకు వీలుగా ఆన్‌లైన్ సేవలను ప్రవేశ పెట్టింది. లీజు మంజూరుకు దరఖాస్తు

చేసుకోవడం, ఎం.డి.ఎల్ లైసెన్సు దరఖాస్తులు, లైసెన్సుల జారీ, ఈ-పర్మిట్, ఈ- పేమెంట్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది.

12. నిర్వహణలో ఉన్న మైనింగ్/క్వారీ లీజు ప్రాంతాల జియో రెఫరెన్స్డ్ క్యాడస్ట్రల్ మ్యాపుల తయారీకై ఈ రంగంలో ప్రావీణ్యమున్న ఎంప్యానల్ ఏజన్సీల ద్వారా డి.జి.పి.ఎస్. సర్వే కార్యక్రమము కొనసాగుతుంది.

13. లీజు ప్రాంతాల్లో త్రవ్విన విస్తీర్ణాన్ని త్రవ్వితీసిన ఖనిజ పరిమాణాన్ని మదింపు చేయడానికి తద్వారా అనుమతించిన దాని కంటే మించి త్రవ్విన పరిమాణాన్ని లెక్క గట్టడం, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడానికి వీలుగా లీజు ప్రాంతాల్లో డ్రోన్ సర్వే చేపట్టేందుకై ఏజెన్సీల ఎంపిక పనులు పురోగతిలో ఉన్నాయి.

**&&&&&&**